


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 58 | 09-05-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



### రాష్ట్రంలో దారుణంగా

## క్షీణించిన శాంతి భద్రతలు

నగరంలో వరుస హత్యలు

ఆందోళనకరం

బీఆర్ఎస్ వర్కింగ్

ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

2

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు.

# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

- కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం
- కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపనలు

2





దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభి వృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు.



2

## యువత మత్తుకు దూరంగా ఉండాలి

యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టాలెంట్ ఆధారంగా మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు.

### పోలీస్ అధికారి

## భార్య హత్య

నేపాలీ గ్యాంగ్‌గా అనుమానం

క్లూ ఆధారంగా వేగంగా విచారణ

నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజా (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు.



2

### బెంగాల్ రాజకీయాల్లో

## బిజెపి శకం

రాష్ట్ర సిఎంగా సువేందు అధికారి

శాసనసభాపక్ష నేతగా ఎన్నిక

అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ

నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం

ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు

2







2

## ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు తెలిపారు.

## సిరిసిల్ల జిల్లాలో కెటిఆర్ పర్యటన

ముల్యాల పోచమ్మ ఆలయంలో

ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, క్షరకలం ప్రతినిధి



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం సిరిసిల్లా జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేటలో ముత్యాల పోచమ్మ ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ



కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని నారాయణపూర్, రాగట్ల ప్లలె లో పెద్దమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. దుమాలలోని శ్రీదేవి, భూ దేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థిర ప్రతిష్ట మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ త్వరగా వానలు కురవాలి. పంటలు బాగా పండాలి. పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు బాగుండాలి. గ్రామాలు బాగుంటేనే దేశం రాష్ట్రం బాగుంటుందని అన్నారు వీర్నపల్లి మండలం భావిసింగ్ భూక్యా తండాకు చేరుకున్న మాజీ మంత్రి కేటీఆర్ జగదాంబ మాత సేవ లాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

### నగరంలో వరుస హత్యలు ఆందోళనకరం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు. హోం శాఖను కూడా తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంలోనూ, శాంతిభద్రతలను కాపాడటంలోనూ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ వేధింపులు ఆపి, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల్లో భరోసా కల్పించేలా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## యువత మత్తుకు దూరంగా ఉండాలి

### టాలెంట్ ఉంటేనే ఉద్యోగాలు వస్తాయి

### మెగా జాబ్‌మేళాలో మంత్రి సురేఖ

**హనుమకొండ అక్షరకలం ప్రతినిధి**

యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టాలెంట్ ఆధారంగా మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళోజీ కళాక్షేత్రంలో మెగా జాబ్‌మేళా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ సత్యశారదదేవి పాల్గొన్నారు. ఈ జాబ్‌మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. సమాజంలో ఇప్పటి జనరేషన్‌లో చాలా మార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. మనం తప్పు చేయనంతవరకూ ఎవరికీ భయపడొద్దని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యానించారు. నిత్యం మనలో మనం యుద్ధం చేసుకోవాలని అన్నారు. యువత ఉద్యోగాల ప్రయత్నాలను ఆపొద్దని చెప్పుకొచ్చారు. యువత కష్టపడి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు. ఏఐ వచ్చిన తర్వాత ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. నేటి పోటీని తట్టుకుని నిలబడాలని అన్నారు. ఉద్యోగం ఎక్కడైనా చేసేందుకు నిరుద్యోగులు సిద్ధంగా ఉండాలని చెప్పుకొచ్చారు. ఆర్మీలో తెలంగాణ యువత ప్రాతినిధ్యం తక్కువ అని తెలిపారు. ఉద్యోగం రావాలంటే నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. ప్రైవేటు ఉద్యోగంలో రాణించాలంటే స్కిల్స్ ముఖ్యమని చెప్పుకొచ్చారు. తల్లిదండ్రుల కళలు నెరవేరాలంటే కష్టపడాలని సూచించారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు.

## ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు

### బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు తెలిపారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శుక్రవారం రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మోదీ సభ కోసం తరలి వస్తున్నారని తెలిపారు. ఈ సభ కోసం ప్రత్యేక రైళ్లు, బస్సులను ఏర్పాటు చేశామని రామచందర్‌రావు పేర్కొన్నారు.

## పోలీస్ అధికారి భార్య హత్య

### నేపాలీ గ్యాంగ్‌గా అనుమానం

### క్లూ ఆధారంగా వేంగంగా విచారణ

### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజా (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనుజాను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ దారుణం చేసిందని తెలిపారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని.. తనుజ గ్రౌండ్ ఫో÷–లోర్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం ఆమె హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని.. అప్పటి నుంచి తనుజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. నిందితులు బ్యాక్ గేట్ నుంచి ఇంట్లోకి ప్రవేశించారని.. ఘటన అనంతరం వెనుక నుంచి పారిపోయారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి







### కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా

### 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన

### మహలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం

### కొండంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపనలు

**కొడంగల్, అక్షరకలం ప్రతినిధి**

దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు



దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహరాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు.

కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. కృష్ణ–వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

**కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి**

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006–09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్




(పశ్చిమ మేదినీపూర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్–2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్‌ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.



# గోధుమ ధరల పతనం

## పిండి ధరలు మాత్రం పైపైకి

**న్యూఢిల్లీ,**

గోధమ ధరల పతనం రైతులను ఆందోళన కలిగిస్తోంది. మద్దతు ధరలు ఉన్నా, ఉత్పత్తి పెరిగిన కారణంగా ధరలు పడిపోతున్నాయి. దీంతో పలు రాష్ట్రాల్లో గోధులమలు పండించే రైతులు ఆందోళన చెందుతున్నారు. గోధుమల ధరలు ఎందుకు తగ్గుతున్నాయనే ప్రశ్నకు ఓ వ్యాపారి సమాధాన మిస్తూ ఉత్పత్తి పెరుగుతుందన్న అంచనాలు, సరుకు పెద్ద ఎత్తున రావడం, ప్రభుత్వం వద్ద 2.2 కోట్ల టన్నుల నిల్వలు ఉండడం కారణమని చెప్పారు. 'మండీలలో గోధుమ పిండిని తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే మాల్స్‌లో దాని ఖరీదు ఎక్కువగా ఉంటోంది. ఇది కఠోర వాస్తవం. రైతు నష్టపోతుంటే అది వినియోగదారుడికి ఆదాగా మారడం లేదు. మధ్యవర్తులు, బ్రాండెడ్ కంపెనీలు లాభపడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రముఖ బ్రాండెడ్ సంస్థలు గోధుమ పిండి మార్కెట్‌ను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నాయి. బ్రాండ్ విలువ, ప్యాకేజింగ్, పంపిణీ వ్యవస్థ వంటి అంశాలు ధరను ప్రభావితం చేస్తున్నాయి. అసంఘటిత రంగంలో పిండి మిల్లులు విద్యుత్ ఛార్జీలు, కార్మికులు, రవాణా వంటి స్థిర ఖర్చులను భరించాల్సి వస్తోంది. గోధుమల ధర పెరిగినప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుంది. నిల్వలపై పరిమితులు నిర్ణయిస్తుంది. ఎగుమతులపై ఆంక్షలు విధిస్తుంది. బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తుంది. ధర ఎంఎస్‌పీ కంటే తక్కువగా ఉన్నప్పుడు సేకరణను పెంచి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ప్రయత్నిస్తుంది. అయితే ఈ మద్దతు అనేది రాష్ట్రాలన్నింటిలో ఒకేలా ఉండదు. ఫలితంగా అన్నదాతలు తమ పంటను తక్కువ ధరకే తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ధరలు తగ్గినా వినియోగదారునికి కలిగే ప్రయోజనం స్వల్పమే. సేకరణ బలహీనంగా ఉన్నప్పుడు రైతులు అయిన కాడికి తమ పంటను విక్రయించుకోవాల్సి వస్తోంది. అదే సమయంలో రొ÷-టటెల తయారీకి ఉపయోగించే గోధుమ పిండి కోసం వినియోగదారులు గరిష్ట ధరలు చెల్లిస్తూనే ఉన్నారు.

# కేరళకు చేరుకున్న కాంగ్రెస్ పరిశీలకులు

## ముఖ్యమంత్రి అభ్యర్థిపై తర్జనభర్జనలు

**తిరువనంతపురం,**

కేరళంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై అనిశ్చితి కొనసాగుతోంది. ఫలితాలు వెలువడి మూడు రోజులు గడిచినప్పటికీ.. సిఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై స్పష్టత వెలువడలేదు. 140 మంది సభ్యులున్న కేరళం అసెంబ్లీలో యుడిఎఫ్ 102 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ కూటమిలో కాంగ్రెస్ 63 స్థానాలను గెలుచుకోగా, దాని మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) 22 స్థానాల్లో విజయం సాధించింది. కేరళం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో తన మొదటి శాసనసభ పక్ష సమావేశాన్ని తిరువనంతపురంలో గురువారం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వి.డి. సతీసన్, కె. సురేష్, దీప్‌దాస్ మున్షీ సహా పలువురు సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులైన ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్‌లను కలిసేందుకు తిరువనంతపురం లోని తాజ్ హోటల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపి కె.సురేష్ మీడియాతో మాట్లాడారు. ఈ చర్చలు కాంగ్రెస్ హైకమాండ్ పక్రియలో ఒక భాగమని అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చినా, రాకపోయినా సిఎల్ పి నేతను ఎంపికే చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలకులను పంపుతుందని అన్నారు. ఇదే పక్రియ కేరళలోనూ చేపట్టనున్నారని అన్నారు. హైకమాండ్ ఇద్దరు అత్యంత సీనియర్ నాయకులను, వర్కింగ్ కమిటీ సభ్యులను పరిశీలకులుగా నియమించిందని అ న్నారు. గతంలో కేరళ బాధ్యతలు చేపట్టిన, రాష్ట్ర రాజకీయాలపై అవగాహన ఉన్న సీనియర్ నేత ముకుల్ వాస్నిక్, ప్రస్తుతం ఏఐసీసీ కోశాధికారిగా ఉన్న అజయ్ మాకెన్లను పరిశీలకులుగా నియమించిందని అన్నారు. వారు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ నేతలతో చర్చలు జరపనున్నారని అన్నారు. చర్చల అనంతరం హైకమాండ్‌కు ఒక నివేదికను పంపనున్నాని చెప్పారు. ఆ నివేదిక ఆధారంగా, హైకమాండ్ సీనియర్ నాయకులతో చర్చించిన తర్వాత, ముఖ్యమంత్రి అభ్యర్థిపై తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

# నిధులు లేని కార్పోరేషన్లకు చైర్మన్ల నియామకం

**నిజామాబాద్,**

సీఎం రేవంత్‌రెడ్డికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ నిధులు విడుదల చేయడంపై లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు, విధులు లేకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దకుతుందని విమర్శించారు. మాల, మాదిగ, సంతు సేవాలాల్, కుమ్రంభీం, ఏకలవ్య, మైనార్టీ కార్పొరేషన్లకు ఒక రూపాయి కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం, వారి పట్ల చూపుతున్న వివక్షకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, మేదర, వాల్మీకి, బోయ తదితర కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల్లో ఒక రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.కార్పొరేషన్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి ఏం సాధిస్తారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సంక్షేమం కంటే అనుచరులను సంతృపిపరచడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 17 కార్పొరేషన్లకు చైర్‌పర్సన్లు ప్రకటించడం పట్ల తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 33 కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మరికొందరికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడం హాస్యాస్పదమని ఆక్షేపించారు. నిధులు విడుదల చేయకపోవడంతో, మొదటి దఫాలో నియమితులైన చైర్మన్లు ప్రజలకు ఒక రూపాయి కూడా సాయం చేయకుండా వారి పదవీకాలాన్ని ముగించారని గుర్తు చేశారు. 33 కార్పొరేషన్లకుగాను 21 కార్పొరేషన్లకు ఒక రూపాయి కూడా ఇవ్వకుండా వాటి అసలు ఉద్దేశాన్ని నీరుగార్చారని మండిపడ్డారు. ఇదే విషయాన్ని అసెంబ్లీ లో నిలదీస్తే సరైన సమాధానం లేదని పేర్కొన్నారు. కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించి చేతులు దులుపుకోవడం మానేసి, ఆయా కులాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# చేపలవేటపై నిషేధంతో కొండెక్కిన ధరలు

**చెన్నై,**

తమిళనాడు రాయపురం నియోజకవర్గంలోని కాశిమేడు ఫిషింగ్ హార్బర్‌లో చేపల ధరలు రెండింతలు పెరగడంపై మాంసాహారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం చేపల వేట నిషేధం అమల్లో ఉన్నందు వల్ల సముద్ర గర్భంలోకి చేపల వేటకు మర పడవలు వెళ్లలేని పరిస్థితి. దీంతో రాయపురం, కాశిమేడు, పట్టిణంబాక్కం, కోవలం, నాగపట్టిణం, నాగూర్, పుదుకోట, రామనాథపురం, రామేశ్వరం తదితర సముద్రతీర జిల్లాల్లో వేల సంఖ్యలో మరపడవలు నిలిచిపోయాయి. అదే సమయంలో ఇంధనంతో పనిచేయని చిన్న నాటు పడవలు, ఫైబర్ బోట్లలో చేపల వేటలో పాల్గొనేందుకు అనుమతించారు. ఈ పడవల్లో సముద్రంలోకి వెళుతున్న మత్స్యకారులు తమ వలల్లో చిక్కిన చేపలు, రొయ్యలు, పీతలతో తీరానికి చేరుకుని వేలం ద్వారా విక్రయిస్తున్నారు. దీంతో చేపల మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతుంటాయి. సముద్రంలోకి వెళ్లి కాశిమేడు ఫిషింగ్ హార్బర్‌కు చెప్పుకోదగ్గ స్థాయిలో చేపలతో జాలర్లు తిరిగొచ్చారు. కిలో వంజరం రూ.1,500, బ్లాక్‌వవ్వాల్ రూ.1,200, వైట్‌వవ్వాల్ రూ.1,600, ఐవ్‌వవ్వాల్ రూ.1,900, పారై రూ.700, సంకర రూ.700, పీతలు రూ.600, రొయ్యలు రూ.500, టైగర్ రొయ్యలు రూ.1,400కు విక్రయించారు.



# మూసీ తొలిదశ పనులకు 7,055 కోట్లు

## తొలిదశలో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్

## తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశం

## ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా నిధులు

## కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో నిర్ణయం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మూసీ రెండు వైపులా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు వివరాలను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక పర్యవేక్షణకు సహకారం తీసుకోనున్నారు. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మూసీపై రబ్బర్ డ్యామ్ నమూనాలను ఈ సందర్భంగా ఉపసంఘం పరిశీలించింది.



# ప్రాణహితపై ప్రధానికి వివరించండి

## వికసిత భారత్‌లో ప్రాజెక్టును పరిశీలించండి

## బిజెపి ప్రజాప్రతినిధులు మోడీకి వివరించాలి

## ప్రాజెక్టుకు కేంద్రం సంపూర్ణ సహకారం ఇవ్వాలి

## తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టును పరిశీలించిన మంత్రులు



**కొమురం అక్షరకలం ప్రతినిధి**

ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు పరిశీలించారు. నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. నాటు పడవలపై నదీ ప్రవాహాన్ని మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, వికసిత్ భారత్ అని చెప్పుకునే కేంద్రం ఈ ప్రాజెక్టు విషయంలో పెద్ద మనసు చాటుకోవాలని కోరారు. బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఒక్క యూనిట్ కరెంటు కూడా ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి నీటిని తరలించే ఈ బృహత్తర కార్యాన్ని పూర్తి చేస్తామని, ఈ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు మానుకుని సహకరించాలని మంత్రి జూపల్లి కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మూడు జిల్లాలకు సాగు నీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని అన్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాలకు నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఎల్లుండి(మే 10) తెలంగాణకు వస్తున్న ప్రధాని మోదీ పెద్దమనసుతో ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాగునీటి రంగంలో గ్రావిటీ ద్వారా నీటిని అందించే గొప్ప అవకాశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందని ఆయన విమర్శించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ, 2008లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. డా. బీఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. రూ. 38,500 కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. 106 కిలోమీటర్ల కాలువ పనులకు గానూ ఇప్పటికే 71.5 కిలోమీటర్ల మేర భూసేకరణ పూర్తయ్యి, 46 కిలోమీటర్ల మేర పనులు కూడా జరిగాయి. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టి, కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఆర్థిక భారం మోపిందని మండిపడ్డారు. గ్రావిటీ ద్వారా వెళ్లాల్సిన నీటిని పంపుల ద్వారా ఎత్తిపోయడం వల్ల అంచనా వ్యయం గణనీయంగా పెరిగిందని మంత్రి వివరించారు. దీనివల్ల రాష్ట్రంపై భారీగా ఆర్థిక భారం పడటమే కాకుండా, కరెంట్ బిల్లులు కూడా భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నది తలాపునే ఉన్న సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాల రైతులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడంతో ప్రస్తుతం ఆ నీటిని వినియోగించుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పూర్తి చేయడానికి కృత నిశ్చయంతో ఉందని జూపల్లి తెలిపారు. 150 మీటర్ల బరాజ్ నిర్మాణానికి అంగీకరించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతాం. దీనివల్ల మహారాష్ట్రలోని శివిని గ్రామానికి ఎలాంటి ముంపు సమస్య ఉండదు. భూములు నష్టపోయిన వారికి పరిహారం ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఈ ప్రాజెక్టు వల్ల రెండు రాష్ట్రాల్లోనూ భూగర్భ జలాలు పెరుగుతాయి. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాణహిత ప్రాజెక్ట్ మరుగున పడటానికి కారణం మాజీ సీఎం కేసీఆర్ అని మంత్రి వివేక్ వెంకట స్వామి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రూ.లక్ష కోట్లు దోచుకున్నారన్నారు. ప్రాణహిత ప్రాజెక్ట్ కూడా నిర్మిస్తామని ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టారని వ్యాఖ్యానించారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా సహకరించాలని మంత్రి వివేక్ కోరారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ధాన్యం కొనుగోళ్లలో దబాయంపులు !

**ఏటా దేశంలో ధాన్యం కొనుగోళ్లు అన్నది ఓ పజిల్‌గా మారింది. పెద్ద ఎత్తున ధాన్యం కొంటున్నామని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రకటిస్తుంటాయి. క్షేత్రస్థాయిలో మాత్రం అది కానరావడం లేదు. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే ధాన్యం కొనండి అని రైతులు లబోదిబోమంటున్నారు. అయినా కొనుగోళ్లు పెద్ద ఎత్తున ఎక్కడా కానరావడం లేదు. దీనికితోడు అకాల వర్షాం రైతుల నెత్తిన పిడుగు పడేసింది. ఇటీవలి అకాల వర్షం నిండా ముంచింది. అన్నదాత రెక్కలకష్టాన్ని నీళ్లపాల్జేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలుప్రాంతాల్లో పడిన వర్షం దాటికి, మార్కెట్ యార్డుల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. పలు గ్రామాల్లో తీవ్రమైన గాలులతో అకాల వర్షం కురవడంతో మంథని మార్కెట్ యార్డుతోపాటు ఆయా మండలాల్లోని వ్యవసాయ ధాన్యమంతా మట్టిలో కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పదిహేను రోజుల కిందటే కోతలు కోసి, ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి కొనుగోళ్ల కోసం పడిగాపులు పడుతున్న తరుణంలో కోలుకోలేని దెబ్బతీసింది. కొనుగోళ్లు వేగంగా చేస్తే తమ ధాన్యం తడిసేది కాదని కుప్పల చుట్టూ వర్షం నీటిని చూపిస్తూ రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తడిసి ముద్దయిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు. తడిసిన ధాన్యాన్ని మంత్రులు, అధికారులు పరిశీలించారు.**

నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. అసలు ధాన్యమే కొనడం లేదని తెలంగాణలో బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. మక్కల కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల రైతులు కుప్పలమీదే ప్రాణాలు వదిలిన ఘటనలు చూస్తున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందన్నారు. ఎపిలో కూడా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతు న్నాయని మంత్రి అచ్చన్నాయుడు చెబుతున్నారు. మరి లోపం ఎక్కడో తెలియడం లేదు. కేంద్రం కూడా దేశంలో ఏయే పంటలు పండుతున్నాయో, వాటిని ప్రజలకు చేర్చడమెలా అన్నది ఆలోచన చేయడం లేదు. పంటులు బాగానే పండుతున్నాయి. గోదాముల్లో ఫుల్లుగా ఉంటున్నాయి. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ప్రజలకు ధరలు అందుబాటులో ఉండడం లేదు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించి పరిష్కరించే చిత్తశుద్ధి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో కానరావడం లేదు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో గోధుమల సేకరణ ఎక్కువగా జరుగుతుంది. అక్కడి ధరలు ఎంఎస్‌పీకి చేరువగా ఉంటాయి. గోధుమల సేకరణ పరిమితంగా ఉండే రాష్ట్రాల్లో మాత్రం ధరలు పడిపోతుంటాయి. ఈ అసమానత రైతులు సంపాదించే దానికి, వినియోగ దారుడు చెల్లించే దానికి మధ్య అంతరాన్ని మరింతగా పెంచుతోంది. మార్కెట్ నియంత్రణ సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ఇదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ధరల పర్యవేక్షణ విభాగం ఉంటుంది. అయితే అది కేవలం సమాచారాన్ని సేకరిస్తోందా లేక అడ్డూ అదుపూ లేని ధరలను నియంత్రిస్తోందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గోధుమల ధర తగ్గితే రైతుకు గిట్టుబాటు ధర లభించదు. వినియోగదారుడికీ ఉపశమనం కలగదు. మరి ప్రయోజనం పొందేది ఎవరు? మధ్యలో ఉన్న కొద్ది మంది దళారులు మాత్రమే. పంజాబ్, హర్యానాల్లో గోధుమలు బాగా పండిస్తారు. గోధుమల ధర తగ్గితే సహజంగానే గోధుమ పిండి ధర కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు ఊరట లభిస్తుంది. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా గోధుమల ధరలు తగ్గినప్పటికీ దాని ప్రభావం ఎక్కడా కన్పించడం లేదు. రైతులు గోధుమలను కనీస మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సి వస్తున్నప్పటికీ మార్కెట్‌లో గోధుమ పిండి, బ్రెడ్ ధరలు మాత్రం దిగిరావడం లేదు. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ చెబుతున్న దాని ప్రకారం ఇటీవలి కాలంలో గోధుమల ధరలు గణనీయంగా పడిపోయాయి. ఈ నెలలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని హోల్‌సేల్ మండీల్లో కిలో గోధుమల ధర రూ.23 నుంచి రూ.25 మధ్య నడుస్తోంది. చాలా వరకూ కిలో ధర రూ.25.85 పలికినప్పటికీ అది ఎంఎస్‌పీ కంటే తక్కువగానే ఉంది. గత సంవత్సరం నరేంద్ర మోడీ ప్రభుత్వం గోధుమల కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.160 పెంచి రూ.2,585గా నిర్ణయించింది. 2024-25లో ఇది రూ.2,425గా ఉంది. గోధుమల ధర



తగ్గినప్పుడు సహజంగానే పిండి ధర కూడా తగ్గాలి. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా రిటైల్ మార్కెట్‌లో కిలో గోధుమ పిండి ధర రూ.36 నుంచి రూ.40 మధ్య పలుకుతోంది. బ్రాండెడ్ ఉత్పత్తుల విషయానికి వస్తే కిలో ధర రూ.40 నుంచి రూ.50 మధ్య నడుస్తోంది. అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. ఇది రైతుకు నష్టమా లేక వినియోగదారుడికి లాభమా లేక వినియోగదారుడి పేరుతో వేరెవరైనా లాభాలు గడిస్తున్నారా అన్నదే ఇక్కడ ప్రశ్న. గోధుమ పిండి ధర పెరిగినప్పుడు మిల్లు యజమానులు, కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారుల నెత్తిన వేస్తాయి. కానీ పిండి ధర తగ్గినప్పుడు ధరలను తగ్గించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. లాభాల మార్జిన్‌ను కాపాడుకోవడానికి, వీలైతే దానిని మరింతగా పెంచుకోవడానికి వీలుగా వారు ఇలా వ్యవహరి స్తుంటారు. దేశంలో ప్రతి పంట పరిస్థితి ఇలాగే ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, మక్క రైతులు నాన కష్టాలు పడుతున్నారు. దీనికంతటికి కొనుగోలు విధానాలు, మద్దతు ధరల విధానాలు సక్రమంగా లేకపోవడమే అని గుర్తించాలి. దీనిని సంస్కరిస్తే తప్ప రైతులకు, వినోగదారులకు మనశ్శాంతి ఉండదు.

# రసాయన శాస్త్రంలో నమ్రతకు పీహెచ్.డీ.

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఇ. నమ్రత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'గది ఉష్ణోగ్రత వద్ద విష వాయు సంవేదక అనువర్తనాల కోసం టైటానియం డయాక్సైడ్ (ఁటూ2)-డోప్ చేసిన లోహ-కర్బన చట్రాలు (మీఖీ) ఉత్పన్నాలు, పోర్ఫిరిన్ ఆధారిత మీఖీల సంశ్లేషణ, లక్షణ నిర్ధారణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్.సురేంద్ర బాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నమ్రత చేసిన డాక్టరల్ పరిశోధనలో, సాధారణ పరిస్థితులలో ప్రమాదకర వాయువులను, ముఖ్యంగా అమ్మోనియాను గుర్తించడానికి ఒక వినూత్నమైన విధానాన్ని అందిస్తుందని తెలియజేశారు. పర్యావరణ భద్రత, ప్రజారోగ్యంపై దృష్టి సారిస్తూ, ఆమె తన పరిశోధనలో టైటానియం డయాక్సైడ్(ఁటూ2)ను లోహ-కర్బన చట్రాలు (మీఖీ), ఫోర్ఫిరిన్ ఆధారిత నిర్మాణాలతో అనుసంధానించి అధునాతన సెన్సింగ్ పదార్థాలను అభివృద్ధి చేసినట్టు వివరించారు. ఈ నూతన మిశ్రమ పదార్థాలు సాంప్రదాయ పదార్థాలతో పోలిస్తే మెరుగైన సున్నితత్వం, ఎంపిక సామర్థ్యం, వేగవంతమైన ప్రతిస్పందన, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని ప్రదర్శిస్తాయన్నారు. గది ఉష్ణోగ్రత వద్ద అమ్మోనియాను సమర్థవంతంగా గుర్తించడంలో జింక్-డోప్



చేసిన టైటానియం డయాక్సైడ్ / జింక్ ఆక్సైడ్ మిశ్రమం, పోర్ఫిరిన్ ఆధారిత హైబ్రిడ్ల యొక్క అద్భుతమైన పనితీరును ఈ అధ్యయనం ప్రస్ఫుటీకరించినట్టు తెలిపారు. ఇది వాస్తవ ప్రపంచ అనువర్తనాల కోసం తక్కువ ఖర్చుతో కూడిన, శక్తి సామర్థ్యం గల పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. డాక్టర్ నమ్రత పరిశోధన, పర్యవేక్షణ, పారిశ్రామిక భద్రత, ఆరోగ్య సంరక్షణ నిర్ధారణ వంటి రంగాలలో ఉపయోగపడే అవకాశం ఉన్న తదుపరి తరం గ్యాస్ సెన్సార్ టెక్నాలజీలకు గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. డాక్టర్ నమ్రత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జనాభా గణనలో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత.

**గణనతోనే అభివృద్ధి ప్రణాళికలు సాధ్యం.**

**పౌరుల ఉజ్వల భవిష్యత్తుకు గణన అవసరం.**

**అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి




జనాభా గణనలో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పౌరుల ఉజ్వల భవిష్యత్తుకు, అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలుకు గణన దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనాభా గణన-2027 కార్యక్రమంలో భాగంగా గణనపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు శుక్రవారం కలెక్టరేట్ నుంచి కృష్ణవేణి చౌరస్తా వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఐడిఓసి వద్ద కలెక్టర్ జెండా ఊపి జనగణన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, యువత, విద్యార్థులు, ప్రజలు జనగణన ప్రాముఖ్యతపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. కృష్ణవేణి చౌరస్తా కు ర్యాలీ చేరుకున్న అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పదేళ్లకు ఒకసారి నిర్వహించే జనాభా గణన ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న జనాభా గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏప్రిల్ 26వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునేందుకు అవకాశం ఉన్నందున అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నుమరేటర్ లు తమ పరిధిలోని ఇంటింటికి తిరిగి మొదట ఇండ్ల గణన చేపడతారని, వచ్చే ఏడాది జనాభా గణన చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎన్నుమరేటర్ లకు సహకరించి నిర్దేశిత సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా కోరారు. జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల్లో, గ్రామాల్లో జనగణనపై అవగాహన కలిగించడం జరుగుతోందని అందరూ సహకరించాలన్నారు. ప్రజలు ఇచ్చిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి ఇబ్బంది లేనందున ప్రతి ఒక్కరూ జనాభా గణనలో భాగస్వాములు కావాలని సూచించారు. సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు జనగణను విజయవంతం చేసేందుకు బాధ్యతాయుతంగా పనిచేయాలని, గణన దేశాభివృద్ధికి ఎంతో కీలకమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రపంచ తలసేమియా వ్యాధి దినోత్సవంను పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారి రాజు మాట్లాడారు. తలసేమియా వ్యాధి లక్షణాలు, చికిత్స, తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, సిపిఓ పాపయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, యువత, విద్యార్థులు, పలువురు అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ - 2026 సప్లమెంటరీ అడ్వాన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.. అదనపు కలెక్టర్ నర్సింగరావు

అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

జిల్లాలో సప్లమెంటరీ అడ్వాన్స్ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఇంటర్ విద్య, రెవెన్యూ, పోలీసు, ఆర్టీసీ, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ఇంటర్



పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఈనెల 13వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 10 పరీక్షా కేంద్రాల్లో3447 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 2434 సెకండ్ ఇయర్ 1013 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. పరీక్షలను నిష్పక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు,డిపార్ట్మెంట్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణాకు పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వడంతో పాటు పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ శంకర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, రెవెన్యూ శాఖ అధికారి మంజుల,ఆర్టీసీ అధికారి సునీత, విద్యుత్ శాఖ, విద్యా శాఖ పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాలు పెంచాలి.

అక్షర కలం జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి

సామాజిక సేవా కార్యక్రమాలకు పేరుగాంచిన రెడ్ క్రాస్ సంఘం లో సభ్యత్వాలు పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు సర్ హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా శుక్రవారం "ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవము"ను పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో గద్వాలలోని రెడ్ క్రాస్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హెన్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదుకై కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగంలో సిబ్బందిని నియమించి సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోజుకు 100 మంది చొప్పున జిల్లాలో కనీసం1500 సభ్యత్వాలు చేయాలని సూచించారు. రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులుగా చేరేందుకు రూ.1000 రుసుము మాత్రమే ఉండడంతో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డే కేర్ సెంటర్ లో వయోవృద్ధులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, నిర్వాహకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంఘం జిల్లా చైర్మన్ అయ్యపు రెడ్డి, వైస్ చైర్మన్ తాహిర్, ఇతర సభ్యులు రమేష్, మోహన్ రావు, అక్బర్ బాషా, ధనలక్ష్మి, గంగాధర్ గౌడ్ మహేష్ నాయుడు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# అన్లోడింగ్ ప్రక్రియను వేగం చేయండి - -- రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

అక్షరకలం నల్గొండ

రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా, వేములపల్లి



మండలం, శెట్టిపాలెంలో ఉన్న వసంత రైస్ ఇండస్ట్రీస్, పద్మశ్రీ రైస్ ఇండస్ట్రీస్ ను ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు . అన్లోడింగ్ తో పాటు, బి రిజిస్టర్, ట్రక్ చీట్స్, మిల్లర్ అక్నాలెడ్జ్మెంట్ లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం అన్లోడింగ్లో జాప్యం లేకుండా రైస్ మిల్లర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకుగాను సరైనంతమంది హమాలీలు ,లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితులలో అన్లోడింగ్లో జాప్యం చేయవద్దని చెప్పారు. మిర్యాలగూడ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, తదితరులు అడిషనల్ కలెక్టర్ వెంట ఉన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట





## ఐపీఎల్‌లో రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర..!

భారత క్రికెట్ దిగ్గజం, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ చరిత్రలో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో రోహిత్ తన బ్యాటింగ్‌తో విరుచుకుపడటమే కాకుండా, అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం ఈ రికార్డు రేసు ఆసక్తికరంగా మారింది.సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ రోహిత్ శర్మకు ఐపీఎల్ కెరీర్‌లో 277వ మ్యాచ్. ఈ మ్యాచ్‌తో ఆయన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (276 మ్యాచ్‌లు) రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ రికార్డుకు రోహిత్ కేవలం ఒక్క అడుగు దూరంలోనే ఉండటం విశేషం.

# బుమ్రా వరుస వైఫల్యాలు


**2026 ఐపీఎల్? సీజన్ ముంబయి ఇండియన్స్? స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు పెద్దగా కలిసి రావడం లేదు. ముప్పావు వంతు సీజన్? ముగిసనా ఇప్పటిదాకా అతడి నుంచి ఆశించిన రేంజ్ పర్ఫార్మెన్స్ రాలేదు. ప్రపంచంలోనే టాప్ క్లాస్ బౌలరైన బుమ్రా ఇలా వరుసగా విఫలమవుతుండడంపై అభిమానులు కూడా ఆందోళన చెందుతున్నారు. అసలు అతడికి ఏమైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఫిట్?నెస్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా ఇలా బౌలింగ్ చేయడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ దీనిపై స్పందించాడు. బుమ్రా ఈ సీజన్?లో విఫలమవుతుండానికి గల కారణాలు వెల్లడించాడు.**

బుమ్రా ప్రయత్నంలో ఎలాంటి లోపం లేదని గావస్కర్ అన్నాడు. అతడు ప్రతీ మ్యాచ్?లో ముందు వికెట్లు పడగొట్టడానికే కృషి చేస్తున్నాడని అన్నాడు. అయితే అతను మరీ ఎక్కువగా ప్రయత్నించడం వల్ల తన నేచురాలిటీని కోల్పోతున్నాడని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు తాజాగా ఐపీఎల్ ఓటీటీ పార్ట్?నర్? జియోస్టార్?లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. “బుమ్రా తన అత్యుత్తమ ప్రదర్శననే ఇస్తున్నాడు. కానీ, అతడు మరీ ఎక్కువ అదనపు ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. అతడు వికెట్లు తీసే అవకాశాలను సృష్టిస్తున్నాడు. కానీ అతడికి కలిసిరావట్లేదు. ముఖ్యంగా బుమ్రాలో బౌలింగ్ వేగం కూడా తగ్గింది. అతడు ‘స్లో బాల్’ కు స్పెషలిస్ట్. అయితే స్లో బంతులు సంధించనప్పుడు లెంగ్త్ కాస్త మరీ ముందుకు పడుతోంది. ఇదివరకు బుమ్రా లైన్ అండ్ లెంగ్త్ సరిగ్గా ఉండేది” “ఇప్పుడు బంతి లెగ్ స్టంప్ వైపునకు జరుగుతోంది. సాధారణంగా బుమ్రా నో బాల్ వేయడు. కానీ ఈ సీజన్‌లో అతను ఇప్పటికే దాదాపు ఏడు నో బాల్స్ వేశాడు. బుమ్రా చేస్తున్న ప్రయోగాలు అతని లయను దెబ్బతీస్తున్నాయి. దీంతో కీలక దశలో అతడు ప్రభావం చూపించలేకపోతున్నాడు. చిన్న విషయాలను కూడా మరీ సంక్లిష్టంగా మారుస్తున్నాడు. అదే అతడికి నష్టం కలిగిస్తోంది. అందుకే బుమ్రా మళ్లీ తన బేసిక్స్?కు తిరిగి వెళ్లాలి. కొత్త విషయాలను ప్రయత్నించడం అతని లయపై ప్రభావం చూపుతోంది. పైగా అదృష్టం కలిసిరావట్లేదు” అని గావస్కర్ అన్నాడు. బుమ్రాకు కొంత విశ్రాంతినివ్వాలని భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అన్నాడు. “బుమ్రా విషయంలో యాజమాన్యం ఆలోచించాలి. అతడు 100 శాతం శారీరకంగా ఫిట్?గా ఉన్నాడా? అని అతడితో కూర్చొని చర్చించాలి. ఒకవేళ ఫిట్?గా లేదని భావిస్తే ‘ఒకట్రెండు మ్యాచ్?లు విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారా?’ అని అడగాలి కూడా. శారీరకంగా, మానసికంగా తనను తానుగా కమ్?బ్యాక్ ఇవ్వడానికి బుమ్రా కొంతకాలం ఆటకు దూరంగా ఉంటే ప్రయోజనం కలుగవచ్చు” అని సంజయ్ బంగర్ పేర్కొన్నాడు. ప్రస్తుత సీజన్?లో బుమ్రా 10 మ్యాచ్‌ల్లో ఆడాడు. ఇందులో 37 ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా 8.89 ఎకానమీతో 329 పరుగులు ఇచ్చుకున్నాడు. కేవలం మూడే వికెట్లు పడగొట్టాడు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్?లోనూ నాలుగు ఓవర్లలో 45 పరుగులు ఇచ్చాడు. ఇందులో ఏకంగా మూడు వైడ్లు, మూడు నో బాల్స్ వేశాడు. ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

### 4న విడుదలకు రంగం సిద్ధం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.


## అగధ టీజర్ విడుదల

కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



## కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ

తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## ఐ ఆర్ సి ఎస్ - సంస్థ మానవత్వానికి ప్రతీక

### రెడ్ క్రాస్ సభ్యులు స్వచ్ఛందంగా సేవలు అందించాలి

### అదనపు కలెక్టర్ వెంకారెడ్డి



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

"అంతర్జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సవం" సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జాతీయ జెండాతో పాటు ఐ ఆర్ సి ఎస్ జెండాను శుక్రవారం భువనగిరి కార్యాలయంలో ఆవిష్కరించారు. మొదట ఐ ఆర్ సీ ఎస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యునాండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకారెడిథ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 8 న, జీన్ హెన్రీ డ్యునాండ్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థ "మానవత్వం, నిష్పాక్షికత, తటస్థత, స్వాతంత్ర్యం, స్వచ్ఛంద సేవా, ఐక్యత మరియు సార్వత్రికత" అనే ఏడు అంశాలతో పాటు ప్రపంచ శాంతిని కాపాడుటకు 1863 సంవత్సరం లో ప్రారంభించబడిందని ఆయన అన్నారు. 2026 సంవత్సరం "కీపింగ్ హ్యూమానిటీ అలైవ్ " అనే థీమ్ తో రెడ్ క్రాస్ సభ్యులు స్వచ్ఛందంగా సేవలు అందించాలని సూచించారు. యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు, అంటు వ్యాధులు ప్రబలినప్పుడు కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా సేవలందించి మానవత్వపు విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి, జిల్లా డైరెక్టర్లు, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయం-అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి




**అక్షరకలం నల్గొండ**

మానవతా దృక్పథంతో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి కొనియాడారు. గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా నల్గొండలోని జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ పి. అరుణతో కలిసి ఆయన రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనెంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత జనవరిలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రణామ్' డే కేర్ సెంటర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభమైందని, చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది ఎంతో చక్కగా నడుస్తోందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా కార్యాలయాలకు వచ్చే వయోవృద్ధులు ఇక్కడ విశ్రాంతి తీసుకోవచ్చని, ఈ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందర్భంగా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా 100 మంది వయోవృద్ధులకు అన్నదానం నిర్వహించారు. మే 1 నుండి 30 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోందని నోడల్ ఆఫీసర్ పి. అరుణ తెలిపారు. ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరి సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ?"ప్రపంచవ్యాప్తంగా మే 8న హెన్రీ డ్యూనెంట్ జన్మదినాన్ని పురస్కరించుకుని రెడ్ క్రాస్ డే జరుపుకోవడం గర్వకారణం. జిల్లాలో సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్




పుల్లారావు, ట్రెజరర్ డాక్టర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, సురెడ్డి సరస్వతి, అసిస్టెంట్ ఆఫీసర్ రాజు, ఎఫ్ఆర్ఓ నాగిరెడ్డి, సీనియర్ సిటిజన్స్ సముద్రాల మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రెడ్ క్రాస్ యూత్ వాలంటీర్లు అంజయ్య, ఊర శివ, సాయి, నేతి విప్లవ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండ ఎల్ఐసీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్‌కి ఘన సన్మానం

**అక్షరకలం దేవరకొండ**



బాధ్యతల పట్ల అంకితభావం, మంచితనం ఉన్నప్పుడే ప్రజల ఆదరణ లభిస్తుందని పలువురు ప్రముఖులు కొనియాడారు. దేవరకొండ ఎల్ఐసీ శాఖలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్‌గా రెండేళ్లపాటు విశేష సేవలు అందించి, బదిలీపై వెళ్తున్న ఎస్. రాము చౌహాన్ అభినందన సభ శుక్రవారం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రాము చౌహాన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్ఐసీ కీర్తిని పెంపొందించడంలో ఆయన కృషి మరువలేనిదని, కార్యాలయ సిబ్బంది మరియు ఏజెంట్లతో సోదర భావంతో మెలిగి అందరి అభిమానాన్ని చూరగొన్నారని ప్రశంసించారు. వెనుకబడిన దేవరకొండ ప్రాంతంలో ఏజెంట్ల అభివృద్ధికి మరియు సేవా సంస్థల ద్వారా పేదలకు ఆయన అందించిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, లియాఖీ నాయకులు గాజుల రాజేష్ తదితరులు మాట్లాడుతూ.. క్రమశిక్షణ కలిగిన అధికారిగా ఆయన ఇక్కడ ముద్ర వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఎల్ఐసీ యూనియన్ ప్రతినిధులు, సిబ్బంది, ఏజెంట్లు మరియు శ్రేయోభిలాషులు వందలాదిగా పాల్గొని రాము చౌహాన్ సేవలను స్మరిస్తూ జ్ఞాపికలను అందజేశారు.

## ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి .. అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

జి.ఓ. ఎం.ఎస్ – 38 ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం మినీ మీటింగ్ హాల్ లో సాధారణ బదిలీలకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ. ఎం.ఎస్.నెం 38 నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ బదిలీల ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఒక కార్యాలయం లేదా విభాగంలో 40 శాతం కంటే ఎక్కువ మంది ఉద్యోగులను బదిలీ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఒకే స్థానంలో నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన ఉద్యోగులను కూడా సాధారణ బదిలీల పరిధిలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. బదిలీల ప్రక్రియలో ఎటువంటి వివక్ష లేకుండా సీనియారిటీ, పని చేసిన కాలం, పరిపాలనా అవసరాలను పరిగణనలోకి తీసుకొని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల అభ్యర్థనలు, ఖాళీల వివరాలు, శాఖల అవసరాలను సమన్వయం చేస్తూ నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఆలేరు లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రములోని అంబేద్కర్ నగర్ లో గల ఐపీసీ చర్చిలో శనివారం క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ హక్కులపై అవగాహన సదస్సు జరుపుతున్నట్లు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ జాన్ జహంగీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు లో పలువురు క్రిస్టియన్ సోదరులను కలిసి సదస్సుకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, ఆలేరు నియోజకవర్గ ఎన్ సీ సీ అధ్యక్షులు పీటర్ బాబు, కార్యదర్శి స్టీవెన్, యూత్ వింగ్ అధ్యక్షులు జీవన్, ప్రేయర్ వింగ్ అధ్యక్షులు శారా అబ్రహం, ఉపాధ్యక్షులు దావీద్ తదితరులు పాల్గొన్నారు.

## జన గణన -2027 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



జనగణన -- 2027 మరియు స్వీయ గణన పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జూన్ గణన అవగాహన ర్యాలీ ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని అన్నారు. ప్రతి కుటుంబం సరైన సమాచారం అందించి జనగణన మరియు స్వీయ గణన లకు సహకరించాలని కోరారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , సీపీఓ కార్యాలయ సిబ్బంది, సెన్సస్ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సెన్సస్ ఇండ్ల గణనకు నందికొండ ప్రజలు సహకరించాలి.. మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి...



**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు ఇండ్ల గణన (జవఅంబం 2027) చేయడం కొరకు అవసరమైన సెన్సెస్ కిట్ లను సూపర్వైజర్ లకు మరియు ఎన్యుమరేటర్ లకు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి చేతులమీదుగా మరియు సీనియర్ అసిస్టెంట్ సాయి భరద్వాజ్ మరియు ఫీల్డ్ ట్రైనర్ పాపిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా గణన గృహాలను గుర్తించి గణన గృహాలను లెక్కిస్తారు. అనంతరం మొత్తం మున్సిపాలిటీని 31 బ్లాక్లుగా విభజించి 24 మంది ఎన్యూ మరేటర్లను మరియు నలుగురు సూపర్వైజర్లను అలాట్ చేయడం జరిగిందని , మే 11 నుండి హౌసింగ్ సెన్సెస్ ప్రారంభిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరూ విధిగా తమ సొంత గృహల సెల్ఫ్ ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని , అంతేకాకుండా విద్యావంతులైన వారందరు తమ యొక్క సెల్ఫ్ ఎన్యూ మరేషన్ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకట్ రమణ,శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య,పాపిరెడ్డి, మరియు ఇతర ఏన్యూమరే టర్స్ పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత వైద్య శిబిరం

### పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధికి చికిత్సలు

**అక్షర కలం చిట్యాల**



నల్గొండ జిల్లా ?చిట్యాల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలో శుక్రవారం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స మరియు మేలు జాతి దూడల ప్రదర్శన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి ఆవుల సునీత యాదయ్య, ఉప సర్పంచ్ శ్రీ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశువులలో గర్భకోశ వ్యాధితో బాధపడుతున్న 36 పశువులను గుర్తించి వైద్యులు చికిత్స అందించారు. 46 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు అంతేకాకుండా వేసవిలో పశువుల సంరక్షణ, సస్యరక్షణ చర్యలు మరియు వడదెబ్బ తగిలిన పశువులకు చేయాల్సిన ప్రాథమిక చికిత్సపై రైతులకు అవగాహన కల్పించారు. 38 మంది పాడి రైతులకు ఉచితంగా ఖనిజ లవణ మిశ్రమాలు, ఎద మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన మేలు జాతి దూడలను ప్రదర్శించారు. ?ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ అభినవ్, డాక్టర్ అమరేందర్, సిబ్బంది శ్రీనివాస్, వెంకన్న, సత్తయ్య, సతీష్, గోపాలమిత్రలు సత్యనారాయణ, నర్సింహ మరియు గ్రామంలోని పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడీ సభకు భారీగా తరలిరావాలి : బిజెపి పిలుపు

**అక్షర కలం : చిట్యాల**



దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీదేనని, ఈనెల 10న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మండల ఇన్‌ఛార్జి సాగా చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో సభకు సంబంధించిన ప్రచార పోస్టర్లను ఆయన మండల అధ్యక్షుడు పీక వెంకన్న ముదిరాజ్‌తో కలిసి ఆవిష్కరించారు ?ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో పలు ప్రాజెక్టులను చేపట్టిందని, ఈ సభ ద్వారా ప్రధాని మోడీ రాష్ట్రానికి మరిన్ని వరాలు ప్రకటించనున్నారని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మైల పరమేష్, రాచకొండ నరేష్, లక్ష్మయ్య, వాసుదేవ్, చెరుకు ప్రవీణ్, బండ నవీన్, గరిసె లింగస్వామి, బింగి నవీన్, కంకర మహేష్, కిల్లి విజయ్, లింగారెడ్డి పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# లక్ష మంది లక్ష్యంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్

**జూమ్ మీటింగ్‌లో అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం**

**ఈనెల 10లోగా ఉద్యోగులందరూ 'స్వీయ గణన' పూర్తి చేయాలి**

**ప్రతి ఏఈఓ కనీసం 20 మందితో నమోదు చేయించాలి**

**11 నుండి 'హౌస్ లిస్టింగ్.... ఆలోపే ఎన్యుమరేషన్ పూర్తి కావాలి**

**రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ భారతి హోలికెరీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్**

**ఆర్పీలు ఒక్కొక్కరు 500 మందితో స్వీయ గణన చేయించేలా చర్యలు చేపట్టాలని**

## ఆదేశం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ఈనెల 10లోగా జిల్లాలో అన్ని శాఖల అధికారులు వారి కింది స్థాయి ఉద్యోగులు, సిబ్బందితో స్వీయ గణన చేయించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. 2027 జనగణన లో భాగంగా స్వీయ గణన విషయమై శుక్రవారం సాయంత్రం అయన కలెక్టర్ కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలో లక్ష మందికి పైగా



ఉద్యోగులు ఉన్నారని, ముఖ్యంగా విద్య, వైద్య ఆరోగ్య, వ్యవసాయ ఐసిడిఎస్, డిఆర్డిఏ, మెప్మా తదితర శాఖలలో ఎక్కువ మంది ఉద్యోగులతో పాటు, స్వయం సహాయక మహిళా సంఘాలు, పట్టణస్థాయి సంఘాలు, గ్రామ సమాఖ్యలు, పనిచేస్తున్నారని వీరందరి చేత ఆదివారంలోగా స్వీయ గణన చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు జిల్లాలో కేవలం 13 వేల మంది మాత్రమే స్వీయ ఘనంగా చేసుకున్నారని, లక్షమంది వరకు స్వీయగణన చేసుకునేందుకు అవకాశం ఉందని ,ఈ విషయంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రతి ఏఈఓ తన పరిధిలో కనీసం 20 మందితో సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేయించాలన్నారు. అలాగే ఫర్టిలైజర్, సీడ్ డీలర్లు అందరితో ఎన్యుమరషన్ చేయించాలని, విద్యాశాఖలోని ప్రతి టీచర్ ఎన్యుమరేషన్ చేసుకునే విధంగా ఎంఈఓ లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేజీబీవీ ల ప్రత్యేక అధికారులు, మోడల్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్లు, వారితోపాటు, వారి బంధువులు కుటుంబ సభ్యులందరికీ చేయించాలని చెప్పారు. అలాగే ఉపాధ్యాయులకు ఈ నెల 11 నుండి హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ ప్రారంభమవుతున్నందున ముందుగా సెల్ఫ్ ఎన్యుమేరేషన్ పూర్తి చేయాలని చెప్పారు. హెచ్ఎల్బిలో మార్పు, బౌండరీ లో విషయమై ఏవైనా మార్పు చేర్పులు ఉంటే తక్షణమే చార్జ్ ఆఫీసర్ కు తెలియజేయాలని చెప్పారు. జిల్లాలోని అందరు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు జనగణనకు సంబంధించిన కిట్లు చేరింది లేనిది మరోసారి తనిఖీ చేయాలని, సిపిఓ శ్రీనివాస్ నాయక్ ను ఆదేశించారు. ముందు 3 రోజులు ప్రతి ఇంటికి నంబర్ కేటాయించిన తర్వాత జనగణన ప్రారంభించారని చెప్పారు. డిఆర్డిఓ, మెప్మా, ఐసిడిఎస్, శాఖల అధికారులు సెల్ఫ్ ఎన్యుమరేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఆర్పిలు ఒక్కొక్కరు కనీసం 500 మందిని ఎన్యుమరేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు రాష్ట్ర జనగణన డైరెక్టర్ భారతి హోలికెరీ ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో స్వీయ జనగణన పై తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ సెన్సెస్ డైరెక్టర్ కు వివరించారు. జిల్లాలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులకు అలాగే శానిటేషన్ వాహనాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని, శుక్రవారం సెన్సెస్ వాక్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. సిపిఓ శ్రీనివాస్ నాయక్, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, డీఈఓ బిక్షపతి, మెప్మా పీడి శ్రీనివాస్, డిసిఓ పత్య నాయక్, డిపిఓ శంకర్ నాయక్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ప్రజా పాలనలో "విద్యా" ప్రగతి

**మే 11 నుండి జిల్లావ్యాప్తంగా స్పెషల్ ఎడ్యుకేషన్ వీక్**

**జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ కీలక ముందడుగు వేసింది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలల్లో కల్పిస్తున్న అత్యాధునిక వసతులపై గ్రామీణ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించే లక్ష్యంతో ఈనెల 11 నుండి 17 వరకు జిల్లావ్యాప్తంగా "స్పెషల్ ఎడ్యుకేషన్ వీక్" నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి వెల్లడించారు.

**అధికారులకు ఆదేశాలు...**

ఈ స్పెషల్ ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి స్పష్టం చేశారు. ముఖ్యంగా మే 12న నిర్వహించే పదవ తరగతి ప్రత్యేక తరగతులకు ఫెయిల్ అయిన విద్యార్థులందరూ హాజరయ్యేలా చూడాల్సిన పూర్తి బాధ్యత సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులదేనని ఆదేశించారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా, విధుల్లో అలసత్వం ప్రదర్శించినా సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.గ్రామస్థాయిలో ప్రభుత్వ విద్యపై అవగాహన పెంచి, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం. మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**కార్యక్రమ వివరాలు...**

మే 11 27 కెజిబివి పాఠశాలల్లో నాబార్డ్ నిధులతో మంజూరైన పనుల శంకుస్థాపన ఽ 26 పీఎంశ్రీ పాఠశాలల్లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం.
మే 12 పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు. తిప్పర్తి, మిర్యాలగూడ (బాలికల), దేవరకొండ పీఎంశ్రీ పాఠశాలల్లో నిర్వహణ. మే 13 నియోజకవర్గ స్థాయిలో సర్పంచులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమము.
మే 14 జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 'బడిబాట' 'మెగా తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం. మే 15 అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 'లైబ్రరీ డే' నిర్వహణ. మే 16 మండల స్థాయి / జవహర్ బాలభవన్ / బాల కేంద్రాలలో 'ఆర్ట్, క్రాఫ్ట్ అండ్ కల్చరల్ డే. మే 17 జిల్లా కేంద్రంలో ఘనంగా 'జవహర్ బాలభవన్ డే' వేడుకలు.

# ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి



అక్షరకలం కోదాడ

ప్రధానమంత్రి దేశంలో మూడోసారి వెన్నకైన తర్వాత మొదటిసారి మే 10న హైదరాబాదుకు వస్తున్నారు. హైదరాబాదులోని పేరడే గ్రౌండ్ లో జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని బిజెపి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేష్ బాబు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ గాలి వీస్తుందని రాబోయే రోజులలో తెలంగాణలో కూడా నరేంద్ర మోడీ గాలి వీస్తాదని అన్నారు. ఆదివారం హైదరాబాదులో జరిగే నరేంద్ర మోడీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని గుర్తు చేశారు. దేశం కోసం మోడీ- మోడీ కోసం మనం అనే నినాదంతో తెలంగాణలో బిజెపి పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు గాదరి పుల్లారావు, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, ఓరుగంటి పురుషోత్తం, చిలుకూరు శ్రీనివాసరావు, జల్లా జనార్దన్ రావు, భూమ శ్రీను, వాంకుడోత్ రమేష్ నాయక్, వార్డ్ మెంబర్ పాల్గొన్నారు.

# స్వర్ణభారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం --- ఎంఈఓ సలీం షరీఫ్

అక్షరకలం కోదాడ

కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ట్రస్ట్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానాన్ని ప్రసాదించే చదువుల తల్లి విగ్రహాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం శుభపరిణామమని, స్వర్ణభారతి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులలో ఆధ్యాత్మికతతో పాటు విద్యావ్యాప్తికి స్ఫూర్తినిచ్చేందుకు సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు, కొశాధికారి ఇరుకుళ్ళ చెన్నకేశవరావు,యదా సుధాకర్, సంధానకర్తలు వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, గౌరవ సలహాదారులు, సరస్వతి విగ్రహ నిర్మాణం కమిటీ అధ్యక్షులు పందిరి సత్యనారాయణ , స్వర్ణ భారతి స్వయంసేవక్ సభ్యులు కొత్తూరు శ్రీనివాసరావు, దేవరశెట్టి శంకర్,మహంకాళి సత్యనారాయణ, యువజన విభాగం నాయకులు గుడుగుంట్ల సాయి,వెంపటి ప్రసాద్, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రాపోలు వీర మోహన్ జన్మదిన వేడుకలు

అక్షరకలం కోదాడ



తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ జన్మదిన వేడుకలను కోదాడ పట్టణ పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గొర్రె రాజేష్ నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు రుద్ర నాగలక్ష్మి నివాసంలో వీర మోహన్ జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చేనేత ఉద్యమానికి వీర మోహన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం, పద్మశాలి జాతి గౌరవాన్ని పెంపొందించడం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నక్క చంద్రం, కొంగరి నరసింహారావు, చిట్టిప్రోలు గిరి ప్రసాద్, చేరుపల్లి మట్టయ్య, నక్క గోపి, కొంగరి మాధవి, చిట్టిప్రోలు లక్ష్మీకాంతం, రుద్ర సావిత్రి తదితరులు పాల్గొని వీర మోహన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కోదాడలో ప్రభుత్వ ఆస్తుల కబ్జాలపై ఎమ్మెల్యే స్పందించాలి

అక్షరకలం కోదాడ

కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వ ఆస్తుల కబ్జాలపై కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తక్షణమే స్పందించి ప్రజలకు జవాబు చెప్పాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మావతి రెడ్డి వ్యవహార శైలి పోయినోడే మంచోడు అన్న సామెతను గుర్తుకు తెస్తున్నదని చెప్పారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములలో ఉన్న విలువైన మట్టిని టిప్పర్లతో తరలిస్తుంటే యువత అడ్డుకొని సాక్ష్యాలతో ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందించట్లేదని చెప్పారు. పట్టణంలో, మండల కేంద్రాలల్లో జరుగుతున్న విలువైన భూముల, స్థలాల కబ్జాల వివరాలను యువత ఫిర్యాదు చేసినా, ప్రసార మాధ్యమాల్లో ప్రచురించినా ఎవరూ మాట్లాడట్లేదని అన్నారు. ప్రజలు సమాకూర్చిన ప్రభుత్వ బడ్జెట్ నుండి జీతభత్యాలు నెలనెలా ట్టంచనుగా తీసుకొనే ఎమ్మెల్యేకు బాధ్యతగా ప్రజలకు చెందిన ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన నైతిక బాధ్యత తనపై ఉన్నదనే సత్యం విద్యావంతురాలైన పద్మావతిరెడ్డికి తెలియక పోవడం పట్ల విచారం వ్యక్తం చేసారు. డ్యూటీ చేయాల్సిన అధికారులు నిస్సంకోచంగా, బహిరంగంగా కబ్జాలకు పాల్పడుతున్న వారి వెనుక మాకంటే పెద్దవాళ్ళు ఉన్నారు, మేమేం చేయలేము అని చెప్తుండటం పట్ల విస్మయాన్ని వ్యక్తం చేసారు. అధికారుల కంటే పెద్దవారు అంటే ఎమ్మెల్యే అనేగా అర్థం వచ్చేది, కనుక ఎమ్మెల్యే తక్షణమే బాధ్యతతో స్పందించి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేని యెడల ఏరు దాటినాంక తెప్ప తగలేసినట్లు, గెలిచాను ఇక నాకు ప్రజలతో పనేంది అన్నట్లు ఎమ్మెల్యే వ్యవహరిస్తే కీలెరిగి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరకలం దేవరకొండ

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శుక్రవారం మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. తెలుగుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దగ్గు చిన్న యాదయ్య తల్లి దగ్గు పెద్దులమ్మ ఇటీవల మరణించగా, వారి స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా, అనారోగ్యంతో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న తిప్పర్తి రమేష్ రెడ్డి తల్లి అనసూయమ్మను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిప్పర్తి రుక్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల చరిత్రను మరిచిపోవద్దు.. మాజీ ఆర్మీ జవాన్ రాజేష్

మందమర్రి, మే 08 అక్షర కలం:

స్వాతంత్ర సమరయోధుల చరిత్రను మరిచిపోవద్దని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుతం సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్, ఆయన సతీమణి రాణి పివ్వాల్ లు తెలిపారు. పట్టణంలోని వారి నివాసంలో శుక్రవారం బాయ్ బాల్ముకుంద్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాయ్ బాల్ముకుంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను నేటి యువతకు తెలియజేయాలని, మహనీయుల జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాయ్ బాల్ముకుంద్ 1889లో జీలం జిల్లాలోని (ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది) కరియాలా గ్రామంలో జన్మించారని, ప్రముఖ హిందూ అమరవీరుడు భాయ్ మతీ దాస్ కుటుంబానికి చెందిన విప్లవకారుడు, భాయ్ పర్మానంద్ సోదరుడు భాయ్ బాల్ముకుంద్ 1889 - 8 మే 1915 భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ విప్లవకారుడని తెలిపారు. ఆయన బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి అమరులయ్యారని, 1912లో ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో లార్డ్ హార్డింగ్‌పై జరిగిన బాంబు దాడిలో (ఢిల్లీ కుట్ర కేసు) పాల్గొన్నట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారని అన్నారు. గదర్ పార్టీ వ్యవస్థాపక సభ్యులతో కలిసి పనిచేశారని, బ్రిటీష్ ప్రభుత్వం ఢిల్లీ కుట్ర కేసులో ఆయన్ను దోషిగా తేల్చి,1915 మే 8న అంబాలా సెంట్రల్ జైలులో ఉరి తీయబడ్డ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, ఆయన ఉరితీసిన ప్రదేశంలో (ఢిల్లీ గేట్, మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజ్) అమరవీరుల స్మారకం నిర్మించబడిందని తెలిపారు. భాయ్ బాల్ముకుంద్ దేశ స్వాతంత్ర్యం కోసం పిన్న వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం రాజు, రాజయ్య, ప్రభాకం పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చుక్క నీరు వృధా కావద్దు...
# జిల్లాలో దాహార్తి తీరాల్సిందే

**జూలై 15 వరకు ప్రత్యేక కార్యాచరణ**

**మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ చంద్రశేఖర్ దిశా నిర్దేశం**

**అద్దె బోర్లయినా సరే.. ప్రతి గడపకూ తాగునీరు అందాలి**

**నాణ్యత పరీక్షించాకే నీటి సరఫరా**

**సర్పంచులతో ఏఈలు సమన్వయం చేసుకోవాలి**

**అధికారులతో కలెక్టర్ రివ్యూ**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





రానున్న జులై 15 వరకు జిల్లాలో ఎలాంటి తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన ఉదయాదిత్య భవన్లో జిల్లాలోని తాగునీటి పరిస్థితిపై సమీక్ష తాగునీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించారు. ఎక్కడైనా తాగునీటి సమస్య వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యను అక్కడికక్కడే పరిష్కరించాలని పరిష్కారం కాకుంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తాగునీటి విషయంలో పూర్తి భరోసాను ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపై ఉందని ఆయన అన్నారు. ఎక్కడ తాగునీరు వృధా కాకూడదని, ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకునేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా బల్క్ సరఫరా లో సమస్యలు, అలాగే రిపేరీలు ఉన్నట్లయితే వెంటనే సమస్యలు పరిష్కరించాలని, తాగునీటిని పూర్తిస్థాయిలో పరీక్ష నిర్వహించిన తర్వాతే సరఫరా చేయాలని, ఇందుకు గాను ప్రతి మున్సిపాలిటీకి తాగు నీటి టెస్టింగ్ కిట్లను ఇవ్వడం జరిగిందని చెప్పారు . ఏ ఈ లు గ్రామాలలో సర్పంచులతో అనుసంధానంలో ఉండి ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా చిన్న చిన్న లీకేజీలు లేదా మరమ్మతులు ఏర్పడితే వెంటనే అరికట్టాలని, పెద్ద సమస్యలు వస్తే తమ దృష్టికి తేవాలన్నారు. తాగునీటి పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు, వివరణలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా పత్రికల్లో వచ్చిన వార్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షించి అందు గల కారణాలను తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ఇంజనీరింగ్ అధికారులు చూడాలని, ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని గ్రిడ్ వాటర్ రాకపోతే అద్దె బోర్ల ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా తాగునీరు అందించాలని చెప్పారు. ప్రజారోగ్య ఎస్ ఈ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈ ఈ శాంత కుమారి, జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, మిషన్ భగీరత ఈఈ లు, డిఈ లు, ఏఈ లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి --- ఫిషరీస్ డిడి సుజాత



అక్షరకలం నల్గొండ

మత్స్య కార్మికులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ ఫిషరీస్ కమిషనర్ కార్యాలయ డిడి. సుజాత మత్స్య సొసైటీ సభ్యులకు సూచించారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక రైతువారము పై మత్స్య శాఖ ఏడి అధ్యక్షతన శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ నాగరాజు, ఎఫ్డిఓ మారయ్య, సూపరిండెంట్ శ్రీనివాస్, రవి నాయక్, చర్ల పల్లి మత్స సొసైటీ అధ్యక్షులు నాగయ్య, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నకిరేకల్ నూతన మహిళా అధ్యక్షులు తవిడబోయిన స్రవంతి ని కార్యదర్శి, డైరెక్టర్లను ఘనంగా శాలువాలతో సన్మానించారు.

## వేగ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



అక్షర కలం బీబీనగర్

ప్రమాదాల నివారణలో భాగంగా బీబీనగర్ మండలం రంగాపురం మరియు రైల్వే ఫ్లైఓవర్ ప్రధాన రహదారులపై నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసామని బీబీనగర్ గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో వాహనాల వేగం కారణంగా చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గమనించి, ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, రద్దీగా ఉండే కూడళ్ల వద్ద వాహనదారుల వేగాన్ని నియంత్రించేలా ఈ బ్రేక్ కట్టలను శాస్త్రీయంగా నిర్మించారని తెలిపారు. ఈ సమస్యపై స్పందించి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటుకు సహకరించిన నేషనల్ హైవే అథారిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ గ్రామ వార్డు సభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, సోమ శివ, బుర్ర సుదర్శన్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆత్మకూరు (ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(యం) మండల పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి,తెలంగాణ రాష్ట్ర సమితి రైతు విభాగం ప్రధాన కార్యదర్శి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్డటెస్కేబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,రాఘవపురం సర్పంచ్ ఎరుకల యశ్వంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి,ఆత్మకూర్(యం) పట్టణ వార్డు సభ్యులు గడ్డం సతీష్,గట్టు విశాల్,మండల నాయకులు నాతి రాజు గౌడ్, గట్టు శంకర్,రంగ సత్యనారాయణ, కొండపల్లి అబ్బసాయిలు,కూరెళ్ల వినయ్, బోడిగే వెంకటయ్య,బొక్క వెంకట్ రెడ్డి, గార్దసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండలో ఇంటి నంబర్ల సమస్యకు మోక్షం

**9,645 ఇళ్లకు విముక్తి.. కలెక్టర్ స్వయంగా రంగంలోకి**

**మంత్రి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి నంబర్లు, సరైన లింక్ డాక్యుమెంట్లు లేని ఇండ్ల సమస్యలను పరిష్కరించే నిమిత్తం క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలను సేకరించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ విషయమై శుక్రవారం అయన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించారు. కాగా ఇదే విషయం గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల సమీక్ష సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 9645 ఇండ్లకు ఇంటి నంబర్లు, లింకు డాక్యుమెంట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకురాగా, ఈ విషయమై వెంటనే తగు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి శుక్రవారం పట్టణంలోని పానుగల్ సమీపంలోని వడ్డెర వాడ,ఐ టి టవర్ ఎదురుగా సుందరయ్య కాలనీ ప్రాంతాలలో పర్యటించి అలాంటి ఇండ్ల వివరాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన లింకు డాక్యుమెంట్లు లేకపోవడానికి, ఇంటి నెంబర్లు లేకపోవడానికి గల కారణాలను,గృహస్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర తదితరులు ఉన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే ఇంటికే

**అధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం**

**ట్యాబ్ ఎంట్రీలో జాప్యం.. నలుగురు ఇన్చార్జిల డిస్మిస్**

**సస్పెన్షన్లతో కలెక్టర్ హెచ్చరిక**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయకుండా నిర్లక్ష్యం వహించినందుకు గాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు చెందిన నలుగురు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ శుక్రవారం సస్పెండ్ చేశారు. నల్గొండ మండలం పెద్ద సూరారం, నార్కెట్ పల్లి మండలం, బాచకుంట, త్రిపురారం అలాగే చండూరు పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి నిర్వాహకులను కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంటర్ చేయలేదు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పై కేంద్రాలకు చెందిన నలుగురు పిఎసిఎస్ ఇన్చార్జిలను విధులనుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## వివాహానికి వంగ రాజేశ్వర్ రెడ్డికి ఆహ్వానం



**అక్షర కలం సిద్దిపేట మే 08:**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరుమండలంపాలమాకుల గ్రామానికి చెందిన యువకుడు పారుపల్లి భాను ప్రసాద్ తన వివాహం ఉన్నందున హాజరు కావాల్సిందిగా వంగ రాజేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు.

## నారాయణపేట: ప్రతి ఒక్కరూ స్వీయ గణనను సద్వినియోగం చేసుకోవాలి - మే 10 వరకే అవకాశం ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 8)**

నారాయణపేట జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి పౌరుడు తమ స్వీయ గణన చేసుకోవాలని, 2027 జనాభా గణన ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. దేశంలో తొలిసారిగా డిజిటల్ స్వీయ గణన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఫ్ట్రజూం://ంవ.ఎవఅంబం.ప్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా లేదా మొబైల్ ఆప్‌లో వ్యక్తిగత, కుటుంబ వివరాలు స్వయంగా నమోదు చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ 15 నుంచి 20 నిమిషాల్లో పూర్తవుతుంది. మే 10, 2026 వరకు స్వీయ గణన అవకాశం ఉంది. నమోదు తర్వాత స్వీయ గణన గుర్తింపు సంఖ్య (స్వీయ గణన ఐడి) మొబైల్‌కు వస్తుంది. మే 11 నుంచి జూన్ 9 వరకు క్షేత్ర లెక్కింపుదారులు ఇంటి ఇంటికీ వచ్చి ధృవీకరిస్తారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసినవారు ఈ సంఖ్య చూపి, ఇంట్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం లేదు. లెక్కింపుదారు ఆన్‌లైన్ వివరాలను పరిశీలించి ధృవీకరిస్తారు. ప్రయోజనాలు ఓ హెచ్చరికలు ఉద్యోగులు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణంలో ఉన్నవారు సులభంగా పాల్గొనవచ్చు. ఖచ్చితమైన చిరునామా, వివరాలు నమోదు చేయాలి. ఇవే ఆధారంగా లెక్కింపుదారులు నియమించబడతారు. అన్ని వివరాలు గోప్యంగా ఉంచబడతాయి (1948 జనాభా గణన చట్టం ప్రకారం). సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఈ గణన దోహదపడుతుంది. కలెక్టర్ ప్రియాంక, సాంకేతికత ద్వారా సమగ్రతను పెంచి, ప్రతి పౌరుడి వివరాలు చేరేలా చూడాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలు సహకరించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

## సెల్ ఫోన్ దొంగిలించిన వ్యక్తికి ఏడు నెలలు జైలు శిక్ష, ఐదు వందలు జరినామా.

**అక్షర కలం / భద్రాచలం**

సెల్ ఫోన్ దొంగిలించిన కేసులో సీసీ నెంబర్ 530/2022 భద్రాచలం టౌన్ కేసు లో సాక్షాలు రుజువు కావడం తో బండారు సాయి తేజ అనే దొంగ కి ఏడు నెలలు జైలు శిక్ష,మరియు ఐదు వందల రూపాయలుజరిమానా విధిస్తూ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ భద్రాచలం వి.శివనాయక్,పై విధంగా తీర్పునిచ్చారు.ఎనిమిదో వ తారీకు శుక్రవారం జడ్జిమెంట్ బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసు సీసీ నెంబర్ 483/2018 భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు చేసారు దానిలో వాదోప వాదనలు పరిశీలించి జడ్జి వి.శివనాయక్,తీర్పువెలువరించారు. ఈ కేసు లో ముద్దాయి దూడల. దయామూర్తి,నా/రా నారాయణ (లేట్ ), వృత్తి లాయర్,=/శీ కొత్తపేట కాలనీ, భద్రాచలం అను ముద్దాయికి ఆరు నెలలు జైలు శిక్ష,మరియు ఐదు వందలు రూపాయలు జరిమానా విధినట్లు తీర్పునిచ్చారు.

## స్వీయ గణనతో జన గణన సులభతరం

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 08:**

జనగణన 2027లో భాగంగా స్వీయ గణనతో కార్యక్రమం సులభతరం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు చేపట్టిన మారథాన్ వాక్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, మంచిర్యాల ఎసిపి ప్రకాష్, జిల్లా షెడ్యూల్డ్ కలముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడాసేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా ఉపగణాంక అధికారి రాజేందర్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, స్వీయ గణనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు మారథాన్ వాక్ నిర్వహించడం జరిగిందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ తెలిసేలా ప్ల కార్డులు ప్రదర్శించడంతో పాటు ప్రజలను స్వీయ గణనలో భాగస్వాములు కావాలని కోరుతూ నినాదాలు చేయడం జరిగిందని తెలిపారు. మన వివరాలు మనమే నమోదు చేద్దామని, స్వీయ గణనతో జనగణన సులభతరం అవుతుందని, జన గణన విజయవంతం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమని తెలిపారు. ప్రజలు స్వీయ గణన సదుపాయాన్ని వినియోగించుకుని మే 10వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణన పూర్తి చేసి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యంలు కావాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ద్వారా స్వీయ గణనపై పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.



# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ దివాకర

**అక్షర కలం/ ఖమ్మం/ బోనకల్ :**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మాణం



చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారుశుక్రవారం మధిర నియోజకవర్గం వర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. బోనకల్ మండలం లక్ష్మీపురం లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరిగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో



భవనాల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు పోటీ ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ఉత్తమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని నిర్మాణంలో పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దారు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 08:**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని గుడిపేట, సబ్బపల్లి, గొల్లపల్లి, పెద్దంపేట, దొనబండ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను హాజీపూర్ మండల తహశీల్దార్ పుష్పలతతో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో హాజీపూర్ మండలంలో 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైతులకు నగదు చెల్లింపు





త్వరగా పూర్తి చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి తీసుకున్న ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదాములలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, జిల్లాలో ఇప్పటి వరకు 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, 6 గోదాములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సుముఖ గోదాం సామర్థ్యం 35 వేల మెట్రిక్ టన్నులు ఉండగా, దాదాపు 50 హమాలీల ద్వారా ధాన్యం దిగుమతి, నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రోజుకు 15 లారీలు రావాల్సి ఉండగా, ప్రస్తుతం 12 లారీల ధాన్యం దిగుమతి అవుతుందని, ఇప్పటి వరకు 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, మాసాంతం వరకు 80 శాతం కొనుగోలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నిబంధనల ప్రకారం తప్ప, తాలు, మట్టి గడ్డలు, తేమ లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ధ్రువీకరించుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం జైపూర్ మండల కేంద్రంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ గోదామును సందర్శించి ధాన్యం నిల్వ చేసే ప్రదేశం, అనుకూల పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

**పశుసంరక్షణతో రైతులకు అదనపు ఆదాయం**

**సమగ్ర పశు సేవలు -- పశు చికిత్స మరియు అవగాహన శిబిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

పాడి పరిశ్రమ రైతులకు స్థిరమైన అదనపు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చౌటుకూరు మండలం సరాఫ్‌పల్లి గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర పశు సేవలు, పశు చికిత్స మరియు అవగాహన శిబిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.ఈ





సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో పశుసంపద అధికంగా ఉండటం ఆనందంగా ఉందని, పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.పశువుల ఆరోగ్య పరిరక్షణ, డివార్మింగ్, టీకాలు, పశుగ్రాస నిర్వహణ, సంతానోత్పత్తి సేవలు, పాల ఉత్పత్తి పెంపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు.పశువుల చికిత్సలు, శస్త్రచికిత్సల కోసం అవసరమైన టేబుళ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరగా, సంబంధిత అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారి వసంత కుమారిని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సమస్యలను అక్కడ తెలియజేసి పరిష్కారం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. శిబిరంలో పశువులకు డివార్మింగ్ మందులు వేయడంతో పాటు పశు సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అధికారులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంత కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, గ్రామ సర్పంచ్, తహసిల్దార్, రైతులు, పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలి..... జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా, వేగవంతంగా నిర్వహించేందుకు రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు చేరుతున్న ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని, ఆలస్యం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.మిల్లర్లు అవసరానికి అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చూడాలని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు నిరీక్షణ లేకుండా త్వరితగతిన ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ టి.ఎల్. సంగీత, జిల్లా పౌర సరఫరాల అధికారి, సివిల్ సప్లై డీఎం, డి సి ఓ, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా అంటు వ్యాధికాదు

**జన్యుపరమైన లోపంతో వచ్చే వ్యాధి**

**బ్లడ్ రిలేషన్ వివాహాలతోనూ సంక్రమించే ఛాన్స్**

**వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్,**

తలసేమియా అంటువ్యాధి కాదని.. ఇది తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమించే జన్యుపరమైన వ్యాధి అని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. సమీప బంధువుల మధ్య వివాహాలు జరిగే సందర్భాల్లో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుందన్నారు. యువత వివాహానికి ముందు తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. కొత్తగా వివాహమైన దంపతులకు కూడా జన్యుపరమైన, ఇతర వ్యాధులపై అవగాహన అవసరమని వెల్లడించారు. తలసేమియా, ఇతర జన్యుపరమైన వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే సికిల్‌సెల్ వ్యాధిపై దాదాపు 11 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు ప్రభుత్వ హాస్పిటళ్లలో ఉచితంగా చికిత్స, అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. తలసేమియా బాధితులకు క్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరం అవుతుందన్నారు. ఐరన్ చెలేషన్ థెరపీ వంటి చికిత్సలు కూడా అవసరం అవుతాయన్నారు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో బోన్ మ్యారో ట్రాన్స్‌ఎ÷-లాంట్ అవసరం అవుతుందని చెప్పారు. ఈ చికిత్సల ఖర్చు కుటుంబాలపై భారీ భారం అవుతుందన్నారు.

# కాంగ్రెస్ నేత జావీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావీద్ కుటుంబ సభ్యులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పరామర్శించారు. జావీద్ నివాసానికి చేరుకున్న ఎంపీ, అక్కడ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జావీద్ కుమార్తెలు షెహలా జావీద్, మదిహలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. మహమ్మద్ జావీద్‌తో తనకు ఎంతో కాలంగా సన్నిహిత, వ్యక్తిగత అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిరంతరం శ్రమించిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని, జావీద్ మరణం పార్టీకి, నగరానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..: నగర కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, డీసీసీ సెక్రటరీ ముక్రం అలీ ఖాన్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాలను అరికట్టాలి: మరికల్ సీఐ భగవంత్ రెడ్డి

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 08)



రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడానికి మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాల్‌కోట చౌరస్తా వద్ద అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు మరికల్ సీఐ భగవంత్ రెడ్డి తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా లాల్‌కోట చౌరస్తా చెక్‌పోస్ట్‌ను మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఎస్సై రాములు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చెక్‌పోస్ట్ వద్ద ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీఐ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ... బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారని తెలిపారు. అంతర్ జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల ద్వారా 24 గంటల పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. వాహనాల పత్రాలు, పశువుల రవాణాకు సంబంధించిన అనుమతులను తప్పనిసరిగా పరిశీలించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. అక్రమ రవాణా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద వాహనాలు, అక్రమ రవాణా గురించి సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో పోలీస్ పాల్గొన్నారు.

# నారాయణపేట బ్లడ్ బ్యాంకు సమయానికి స్పందించి మాగనూరు తిమ్మయ్యకు రక్తం ఉచితంగా అందజేసింది.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 08)



నారాయణపేట, మే 8: మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తిమ్మయ్య ఆరోగ్య సమస్యలతో నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. వైద్యుల పరీక్షల్లో ఆయనకు ఓిఒగింరి పాజిటివ్ రక్తం స్థాయిలు తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ సంక్షోభ సమయంలో స్థానికుల సహకారంతో రక్తం త్వరగా అందించబడటం గమనార్హం. ఈ విషయం తెలుసుకున్న గున్ ముక్ల గ్రామానికి చెందిన క్రాంతి, ఎం. అనిల్ కుమార్ రెడ్డికి తిమ్మయ్య కుటుంబం తెలిపారు. వెంటనే స్పందించిన అనిల్ కుమార్ రెడ్డి, నారాయణపేట బ్లడ్ బ్యాంకును సంప్రదించారు. బ్లడ్ బ్యాంకు సిబ్బంది త్వరగా చర్య తీసుకుని ఓిఒగింరి రక్తం ఉచితంగా అందజేశారు. దీంతో తిమ్మయ్య చికిత్స సజాగా జరిగింది. నారాయణపేట బ్లడ్ బ్యాంకు వారి సమయానికి సహకారం, సేవా భావనకు కొత్తపల్లి, గున్ ముక్ల గ్రామాల వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంఘటన స్థానిక సమాజంలో రక్తదాన భావనను మరింత పెంచింది. క్రాంతి, అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “జీవిస్తూ రక్తదానం చేయాలి. మరణిస్తూ అవయవదానం, నేత్రదానం, దేహదానం చేయాలి. ఇలాంటి సహకారాలు ఎప్పుడూ ఉండాలి” అని పిలుపునిచ్చారు. నారాయణపేట ప్రాంతంలో రక్తదాన శిబిరాలు ఎక్కువగా జరగాలని, అందరూ ముందుండాలని కోరారు. నారాయణపేట జిల్లాలో ఇలాంటి ఎమర్జెన్సీలకు బ్లడ్ బ్యాంకులు సిద్ధంగా ఉండటం ఆనందదాయకం ఆయన అన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించారు ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 08)



నారాయణపేట, మే 8: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేర్చామని డీఎఫ్ఓ రహ్మాన్ తెలిపారు. శుక్రవారం నారాయణపేట సింగారం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రిటైర్డ్ డీడీఎఫ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఉద్యానవనాధికారి, జిల్లా వ్యవసాయాధికారి, ప్రజాప్రతినిధులు, ఎఫ్‌సీఎస్ సభ్యులు, అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ డి. వేణుగోపాల్, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సాయిబాబా, వ్యవసాయాధికారి జాన్ సుధాకర్, డీఎఫ్‌సీఎస్ చైర్మన్ కాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునీకరించిన కల్లూరు ఏసీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం కల్లూరు :

ఆధునీకరించిన కల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. శుక్రవారం సత్తుపల్లి కి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ముందుగా ఏసీపీ వసుంధర యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోగల సత్తుపల్లిలో ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో ఏసీపీ కార్యాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఏసీపీ కార్యాలయాల ఆధునీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, సైబర్ నేరాల కట్టడికి మరింత కృషి... రోడ్డు ప్రమాదాల నిర్మూలన, మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన చర్యలు చెప్పట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్ )రామానుజం, ఇన్స్పెక్టర్ శ్రీహరి, సిఐ ముత్తులింగం, కల్లూరు డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.





## బీసీ కులగణపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వనందున ; - ప్రధాని పర్యటనను. బీసీ సమాజం స్వచ్ఛందంగా భహిష్కరించాలి ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 08)



మరికల్ మండల కేంద్రంలో. విలేకరులతో. బీసీ ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎం. లింగం గౌడ్ గార్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ. మే 09 నుండి జరిగే జనగణలో బీసీ కులగణన నిర్వహించాలని, బీసీ కులగనన్న చేయని జనగణనను బీసీ సమాజం బహిష్కరిస్తుందని ,ఈ దేశంలో అత్యధిక మెజార్టీ ప్రజల సమస్య బీసీ సమస్య అంటే ఇది అతి పెద్ద దేశ సమస్య కాబట్టి సత్వరమే దాని పరిష్కరించాలి అనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 1872 సంవత్సరం నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనగణన జరుగుతుంది. 1931 వరకు బ్రిటిష్ ప్రభుత్వం బీసీ లెక్కలను తేల్చి చెప్పేది కానీ స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా ఈ ప్రభుత్వాలు బీసీలను ఎందుకు లెక్కయించడం లేదు? ఈ దేశంలో పులులకు ఏనుగులకు వన్యప్రాణులకు లెక్కలు ఉన్నాయి కానీ అత్యధిక జనాభా కలిగిన బీసీల లెక్క ఎందుకు లేదు? అని ప్రశ్నించారు? 2025 ఏప్రిల్ 30వ తేదీన జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో జనగణలో బీసీ కులగన చేస్తామని మాట ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న జనగణలో బీసీ కులగణన అంశాన్ని తుంగలోకి తొక్కారు . దీంతో బీసీలకు రావాల్సిన విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో అవకాశాలతో పాటు సామాజిక అసమానతలు అణిచివేతకు గురి కావడం జరుగుతున్నది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు మహిళా బిల్లును ఆమోదించండి అంటున్నారు కానీ బీసీ మహిళ సబ్ కోట పైన మాట్లాడటం లేదు. అంటే మహిళా బిల్లు పేరిట మరో 100 సంవత్సరాలు అగ్రకుల ఆధిపత్యాన్ని చలాయించాలని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు ఇదంతా బీసీ సమాజం గమనిస్తుంది కావున మే 10 నుంచి జరిగే జనగణనలో 33 ప్రశ్నలతో పాటుగా 34వ ప్రశ్నను చేర్చి బిసి/ఓ బి సి జనాభా లెక్కలను లెక్కించాలన్నారు. లేనిపక్షంలో మే 10న ప్రధాని నరేంద్ర మోడీ గారి తెలంగాణ పర్యటనలో భాగంగా తెలంగాణ కు రానున్నారు అటి సమయంలో ప్రధాని పర్యటనను బీసీ సమాజం భహిష్కరించడానికి కూడా వెనకాడాభోదని హెచ్చరించారు. కావున ఈ జనగణనను పునర్ సమీక్షించుకొని బీసీ కులగణన నిర్వహించాలని అన్నారు. రాష్ట్రంలో జరిగిన కులగణనలో బీసీ లను తగ్గించి చూపడం చాలా దుర్మార్గమని ఇది బీసీ హక్కులను కాలరాయడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను తగ్గించి అగ్రకులాల జనాభాను పెంచి చూపించింది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం జనగణన లో బీసీ కులగలను చేర్చి సరైన లెక్కలను ఇస్తూ మా వాటా మాకు దక్కే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు కలెక్టర్...

రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.....

- జిల్లాలో రోజుకు 480 లారీల ధాన్యం తరలించడం....

- రవాణ- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్....

మెదక్ /కొల్చారం 08(అక్షరకలం):-



రైతు సంక్షేమంలో భాగంగా మెదక్ జిల్లాలో 533 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై కలెక్టర్ గారు ఒక ప్రకటన విడుదల చేస్తూ రైతుల వద్ద నుండి చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో సంబంధిత నగదును జమ చేసే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ కొనసాగించడం జరుగుతుందని, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి 67,489,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చెసి 62.87 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడము జరిగింది అని తెలిపినారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్ల తో కప్పి ఉంచాలని కేంద్రాల నిర్వాహకులకు తెలియజేయటం జరిగింది. ధాన్యం కొనుగోలు, రవాణా అంశాలలో వేసవి ఉష్ణోగ్రతతో పాటు ఇతర రాష్ట్రాలలో కొనసాగుతున్న ఎన్నికల సందర్భంగా రైస్ మిల్లుల నందు హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని, వరి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలోఅందుబాటులోపరికరాలు జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. టార్పాలిన్లు 15540, తూకం వేసే యంత్రాలు 668 ప్యాడీ క్లీనర్లు 278 తేమ శాతం చూసే మెషిన్లు 664 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని కలెక్టర్ సూచించారు.

# రక్తదానంపై మా సహకారం ఉంటుంది

## -- ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం

## -- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




ఖమ్మం: ‘తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం ఎక్కించడం ముఖ్యం. రక్తదానం విషయంలో మా సహకారం ఉంటుంది’ అని ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం అన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని శుక్రవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ సంకల్ప స్వచ్ఛంద సంస్థతో తనకు అనుబంధం ఉందని, తలసేమియా పిల్లల కోసం సంకల్ప స్వచ్ఛంద సంస్థకు పలుమార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా శిబరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తలసేమియా చిన్నారులకు రక్తం కావాలంటే పోలీస్ శాఖ తరుపున తాము సహకరిస్తామని పేర్కొన్నారు. ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు జీవితంలో మంచిగా చదువుకుని, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రక్తదానంతోపాటు ఇతర ఏ అంశంలోనైనా తమ సహకారం పిల్లలకు ఉంటుందని పేర్కొన్నారు. తలసేమియా అనేది జన్యుపరమైన వ్యాధి అని, దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భిణిలు రొటీన్ హిమోగ్లోబిన్, ఎలక్ట్రోఫ్లోరోసిస్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. దీని వల్ల మనది ఏ రకమైన హిమోగ్లోబిన్ అనేది తెలుస్తుందని, ఈ టెస్ట్‌కు ఎక్కువ డబ్బులు కూడా ఖర్చు కావని తెలిపారు. పెళ్లికి ముందు కూడా స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. ఏఆర్ ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ చిన్నారులను మాములు మనుషులుగానే చూడాలని, వారికి అవసరమైన మందులు, రక్తం అందిస్తూనే వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని అన్నారు. ఇందుకు తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. చిన్నారులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన ‘వివాహనికి ముందు హెచ్‌బిఏ2 టెస్ట్’ స్కిట్ ఆకట్టుకుంది. అలాగే చిన్నారులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. చిన్నారులకు అవసరమైన రక్తదానం, చికిత్సలకు ఆర్థికసాయం చేసిన దాతలను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తలసేమియా వ్యాది రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్థతో కలిసి పని చేస్తామని టీఎంసీ జి.సుజాత రాణి అన్నారు. సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణ మూర్తి, సతీష్ నారాయణ చౌదరి, మానస, బివిఎన్ కృష్ణ, నరేష్, లక్ష్మీదీపా, శ్రావణి, మెప్మా ఖమ్మం సీవో ద్రౌపది, సంస్థ బాధ్యులు పి.పావని, పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, పి.వంశీ కిరిటీ, పి.ప్రియ, అనురాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాంట రవాణా ఒకేసారి వేగంగా కావాలి....

- సరిపడా సిబ్బంది ని పెట్టుకోండి....
- ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు....
- 14వేల మంది రైతులకు 52 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో జమ.....
- మెదక్ అదనపు కలెక్టర్ నగేష్.....







మెదక్ /కొల్చారం మే08(అక్షర కలం):-

అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు, రవాణా వేగం గా జరగాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. కౌడిపల్లి మండలం మహ్మద్ నగర్ గ్రామంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని అదనపు కలెక్టర్ నగేష్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత మందికి టోకెన్ ఇచ్చారు, ఎంత కొనుగోలు చేసారు, లారీలు ఏ టైం కి వస్తున్నాయి, లోడింగ్, ఆన్ లోడింగ్ కి ఎంత టైమ్ పడుతుంది అని తదితర వివరాలను అదనపు కలెక్టర్ కేంద్ర నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు.కేంద్రాలలో గాని, మిల్లు ల వద్ద గాని, ఏమైనా సమస్య లు తలేత్తితే వెంటనే రాత పూర్వకం గా తమ దృష్టి కి తీసుకరావాలని వెంటనే తగు చర్యలు తీసుకుంటామని రైతులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి 14వేల మంది రైతులకు 52 కోట్ల రూపాయలు రైతుల ఎకౌంట్లో జమ. చేయడం జరిగిందన్నారు.ధాన్యాన్ని చివరికి గింజ వరకు కొంటాం రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని వివరించారు. అకాల వర్షాలతో ధాన్యాన్ని కాపాడడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. లోడింగ్ ప్రక్రియను అతి త్వరగా చేపట్టాలని, లేబర్ ను, లారీలను అందుబాటులో ఉంచుకోవాలని, నిబంధనల మేరకు తేమ శాతం ఉండాలని, నిర్వాహకులకు సూచించారు. మిల్లర్లు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను త్వరగా చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్.

అక్షర కలం / ఇల్లందు.

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనను మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ చేపట్టారు. మొదటి దశలో 24 వార్డులలో సుమారు 440 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా సుమారు 200 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయినట్టు తెలిసింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇల్లందులోని 24 వార్డులలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశల పరిశీలను చేపట్టిన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ ఒకటి రెండు వార్డుల ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనను పూర్తి చేసుకొని శుక్రవారం3వ వార్డు కౌన్సిలర్ అజ్మీర వంశీ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ గృహాల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నిర్మాణ దశలో ఉన్న, అసంపూర్తిగా నిలిచిపోయిన, వివిధ కారణాల వల్ల నిర్మాణం ప్రారంభం కాని, మంజూరై పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ గృహాలపై ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ తెలిపారు.ఇప్పటికే స్థానిక 1వ వార్డు, 2వ వార్డులో పరిశీలనలు నిర్వహించిన, ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, శుక్రవారం స్థానిక 3వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.3వ వార్డు కౌన్సిలర్ అజ్మీర వంశీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి నిర్మాణ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.అసంపూర్తిగా ఉన్న గృహాలు, నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లు, ఆర్థిక,ఇతర కారణాలతో పనులు నిలిచిపోయిన వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను,



ఆర్థిక పరిస్థితులను నిర్మాణం పూర్తికాని వైనం గురించి తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలోరాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తగిన పరిష్కార చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇదే విధంగా దశల వారీగా ఇందిరమ్మ



ఇండ్ల పరిశీలన కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోస్థానిక 20వ వార్డు కౌన్సిలర్ ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్ , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చా వెంకన్న, ఎండి నయీామ్, మహంకాళి శ్రీనివాస్, మేడిపల్లి దాస్,కవిత రెడ్డి, బొందిల విజయ, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలం....

- ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో పశు సంవర్ధక చికిత్స మరియు అవగాహన శిబిరం నిర్వహణ.....
- పశువుల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన.....
- రైతులు పశుసంవర్ధక సేవలను సద్వినియోగం చేసుకోవాలి......
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.....

మెదక్ /కొల్చారం మే08(అక్షర కలం):-





పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలం అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.శుక్రవారం, 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని నర్సాపూర్ మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో పశు చికిత్స మరియు అవగాహన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, ఈ శిబిరాన్ని ప్రారంభించి, దూడలు, గొర్రెలు, మేకలకు నులిపురుగుల నివారణ మందులు వేయించారు. అనంతరం ఖనిజ మిశ్రమాన్ని రైతులకు పంపిణీ చేశారు. ఈ శిబిరం ద్వారా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించారు. ఇందులో భాగంగా పశువులకు వైద్య సేవలు అందించగా, రైతులు పాల్గొని ఈ సేవలను సద్వినియోగించుకున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని అన్నారు. పశువుల ఆరోగ్యం బాగుంటేనే రైతుకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. రైతులు పశువులకు సమయానికి టీకాలు వేయించడం, పోషకాహారం అందించడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పశువుల్లో వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశు వైద్య అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే సంతానోత్పత్తి సేవలను సద్వినియోగం చేసుకొని, పాల ఉత్పత్తి, పశు సంపదను పెంచుకోవాలని రైతులకుసూచించారు.ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, రైతులు వాటిని పూర్తిగావినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా రైతులకు పశుసంవర్ధక రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులకు ప్రభుత్వం పెద్దపీట.... - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్....





మెదక్/ కొల్చారం మే08(అక్షరకలం):-

మత్స్య కార్మికులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి మత్స్యకారులకు ఆవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా మత్స్యశాఖ ఇన్చార్జి గడప దేవేందర్ లు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర గీతం జయ జయహేతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మత్స్య సంపదను పరిరక్షించడం ద్వారా మత్స్యకారుల ఆర్థిక స్థితి మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మత్స్య కార్మికుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని ప్రతి మత్స్యకారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో చేపలకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. మత్స్య సహకార సంఘం పర్సన్ ఇంచార్జి గడప దేవేందర్ మాట్లాడుతూ..ప్రతి మత్స్యకారుడు ప్రకృతి సంపదను కాపాడే బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.సరైన పద్ధతుల్లో చేపల పెంపకం చేపడితే మత్స్యకారులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. జిల్లాలో 200 మత్స్య సొసైటీలో 15,888 మత్స్య కార్మిక సభ్యులు ఉన్నారని,అందులో 25 మంది మహిళా మత్స్య కార్మికులు ఉన్నారన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లా మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, రుణ సౌకర్యాలు, బీమా పథకాలు, మత్స్యకార భరోసా పథకాల గురించి వివరించి ప్రతి లబ్దిదారుడు నమోదు చేసుకోవాలని కోరారు. మత్స్యకారులకు చేపల పెంపకంలో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, చెరువుల నిర్వహణ, చేపల విత్తనాల ఎంపిక, ఆహార నిర్వహణ, నీటి నాణ్యత పరిరక్షణ, వ్యాధుల నివారణ వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.అలాగే ఆధునిక సాంకేతికతను వినియోగించి చేపల ఉత్పత్తిని పెంచుకోవచ్చని వివరించారు. మత్స్యకారులు భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని, వర్షాకాలం , తుఫాను సమయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చేపల వేటకు వెళ్లే ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవడం, లైఫ్ జాకెట్లు ధరించడం, పడవల భద్రతా ప్రమాణాలను పాటించడం అత్యంత అవసరమని తెలిపారు. అలాగే చెరువుల్లో అక్రమ వేట, విషపదార్థాల వినియోగం, పేలుడు పదార్థాలతో చేపల వేట వంటి చర్యలు మత్స్య సంపదకు తీవ్ర నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రొటోకాల్ పాటించకుండా తనను ఆ వేదనకు, అవమానాలకు గురిచేస్తున్న కో ఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి పై చర్యలు తీసుకోవాలి ----- 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య.

అక్షర కలం / ఇల్లందు.

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 13వ వార్డు నుండి అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన మడుగు సాంబమూర్తి, బిఆర్ఎస్ పార్టీ నుండి 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిచిన దండు సారయ్య అను నాకు ఏ విధమైన అభివృద్ధి పనులలో గాని లబ్ధిదారులకు అందించే సంక్షేమ పథకాల వివరాలుగాని తెలియనీయకుండా తనను కాదని కోఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి తన భార్య వెంకటలక్ష్మి చే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఇప్పించడం, వార్డు ప్రజలకు మంచినీరు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తే డబ్బులు కట్టాలని వాటర్ సిబ్బంది పేర్కొనడం, మడుగు సాంబమూర్తి ఫోన్ చేస్తే ఉచితంగానే నీటిని సరఫరా చేయడం లాంటి పనులుచేస్తూ తనను ఆవేదన గురి చేస్తూ అవమానలకు గురిచేస్తున్న కో ఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ,చైర్ పర్సన్ కు, ఎమ్మెల్యే కోరం కనకయ్యకు మీడియా సాక్షిగా మనవి చేశారు. శుక్రవారం 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య 13వ వార్డు నిరుపేదలతో కలిసి ఇల్లందు మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ ను కలసి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కౌన్సిలర్ దండు సారయ్య ఇల్లందు మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్తో మాట్లాడుతూ 13వ వార్డులో ఎంతోమంది నిరుపేదలు రేకులతో, గదులలో వుంటూ జీవిస్తున్న అర్హులైన పేదవారు ఎంతో మంది ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీ కి చెందిన మడుగు సాంబమూర్తి ఉన్నవాళ్లకు, తన వాళ్లకు, తన పార్టీ వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లను ఇప్పించాడని కౌన్సిలర్ దండు సారయ్య పేర్కొన్నారు. ప్రోటో కాల్ ను తప్పనిసరిగా తన వార్డులో అమలు చేయాలని అమలు చేయించే ఈ బాధ్యతను కమిషనర్ గా తమరు తీసుకోవాలని అధికార కార్యక్రమాల వివరాలను సమాచారాన్ని మున్సిపల్ బాధ్యులతో తనకు పంపించాలని దండు సారయ్య కోరారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ 13వ వార్డులో అనర్హులైన వారికి ఇందిరఇండ్లు మంజూరు అయితే విచారణ చేసి అనర్హుల ఇందిరమ్మ ఇళ్లను వెనక్కి తీసుకుంటామని, రెండో ఫేసులో 13వ వార్డులో ఉన్న అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కమిషనర్ దండుసారయ్య కు హామీ ఇచ్చారు. ప్రోటోకాల్ విషయమై విచారణ చేస్తానని, ప్రోటో కాల్ పాటించే విధంగా చూస్తానని కమిషనర్ తెలిపినట్లు దండు సారయ్య పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన ప్రింట్ మీడియాడ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో కౌన్సిలర్ దండు సారయ్య, బాధితులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా 13 వ వార్డు నివాసి గూగులోత్ పార్వతి మాట్లాడుతూ ఆర్డఆర్ ప్యాకేజీలో ఇల్లు నిర్మించి ఇస్తానని తలుపులు కూడా వచ్చాయని అక్షరాల నెట్ కాష్ లక్షన్నర తన దగ్గర నుండి మడుగు సాంబమూర్తి తీసుకున్నాడని ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్లను ఇప్పించలేదని ఇంత వరకు డబ్బులు తిరిగి ఇవ్వలేదని, తాను స్వతగా ఖర్చుపెట్టి బేస్ మట్టం కట్టినప్పటికీ ఇంతవరకు ఇందిర ఇల్లు మంజూరు కాలేదని ఆమె వాపోయింది. మరో మహిళా కాశీబొయిన సరస్వతి మాట్లాడుతూ ఆర్ డఆర్ ప్యాకేజీలో తన తల్లి పేరు మీద చెక్కు వచ్చిందని త్వరలో ఇప్పిస్తానని మడుగు సాంబమూర్తి పేర్కొన్నాడని ఈ క్రమంలో నా తల్లి చనిపోయిందని, మంజూరైన చెక్కును నాకు ఇప్పించాలని కోరగా మడుగు సాంబమూర్తి ఇప్పిస్తానంటూ తిప్పుకొని ఆయనే మళ్లీ చెక్కు రిజెక్ట్ అయిందనిచెప్పాడని ఒక సారి మంజూరైన చెక్కు ఎలా రిజెక్ట్ అవుతుందని ఆమె ప్రశ్నించారు. అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ నేటికీ ఫలితం కానరాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. మరో మహిళా మాట్లాడుతూ 13వ వార్డు ఇందిరమ్మ కమిటీలో సభ్యుడు చెన్నం సింగ్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని పేర్కొని తన దగ్గర నుండి 50,000 తీసుకొని ఇంతవరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని సదరు మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ దండుసారయ్య మాట్లాడుతూ అధికారికంగా 13వ వార్డులో కౌన్సిలర్గా ఎన్నుకోబడ్డ తనపై కుట్ర లు కుయుక్తులు పన్నుతు కో ఆప్షన్ మెంబర్ సభ్యత్వాన్ని సంపాదించి ప్రోటోకాల్ పాటించకుండా మడుగు సాంబమూర్తి, ఆయన భార్య వెంకట్ లక్ష్మి 13వ వార్డులో తనను మానసికంగా ఆవేదన గురిచేస్తూ అవమానపాలు చేస్తూ అధికార కార్యక్రమంలో తనకు ఎలాంటి విషయం తెలియనీయ కుండా ప్రోటోకాల్ పాటించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న మడుగు సాంబమూర్తి చేష్ట లను నిలుపుదల చేయించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యను అభ్యర్థిస్తున్నట్లు దండ సారయ్య విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. మడుగు సాంబమూర్తి 13 వ వార్డులో తనను మానసిక వేదనకు గురి చేస్తున్న విషయం గురించి,ఇల్లందు మునిసిపల్ కమిషనర్ కు, మున్సిపల్ చైర్మన్కు, స్థానిక పోలీసు వారికి పై అధికారులకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు దండు సారయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు మహిళలు పురుషులు తదితరులు పాల్గొన్నారు.



# రంగనాయక సాగర్ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి





**అక్షర కలం సిద్దిపేట మే 08:**

చిన్నకోడూరు మండలం పెద్దపకోడూరు గ్రామంలోని ప్రసిద్ధ రంగనాయక సాగర్ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అలాగే హనుమాన్ దీక్ష స్వాములతో కలిసి నిర్వహించిన బిక్ష కార్యక్రమంలో పాల్గొని భక్తులతో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం "జై శ్రీరామ్" నినాదాలతో మార్మోగిపోగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, యువత ధార్మిక మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పశు సంపదను కాపాడుకోవాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి





**అక్షర కలం సిద్దిపేట మే 08:**

పశు సంపదను కాపాడుకోవాల్సిన భాద్యత అందరిదని మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. శుక్రవారం తిమ్మాయిపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజులకార్యాచరణ ప్రణాళికలోపశుసంవర్ధక చికిత్స మరియు అవగాహన శిబిరనికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పాడిపశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం వేసవి కావడంతో పాడి ఆవులను నీడలో ఉండేవిధండాచూసుకోవాలన్నారు. ఉదయం పశువులను మేతకు తీసుకెళ్లి మధ్యాహ్నం వరకు నీడకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు నివారణ టీకాలను ముందస్తుగా పశువులకు వేయించాలని రైతులకు సూచించారు. అలాగే వైద్య సిబ్బంది ముందురోజు గ్రామాల్లో దండోరా వేయించి రైతులకు సమాచారం అందించాలన్నారు. టీకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు. అదేవిధంగా మండలం లో ఇప్పటి వరకు ఎన్ని పశువులకు టీకాలు వేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు వెటర్నరీ సిబ్బంది అలాగే 78 పశు వులకుగర్భకోశ చికిత్సలు 29 దూడలకు నట్టలమందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు, ఉపసర్పంచ్ కలకుంట్ల యాదగిరి, మోత్కూర్ లక్ష్మణ్, పిల్లి నర్సిములు, రవీందర్ రెడ్డి, వార్డుమెంబర్లు మండల పశు వైద్యులు డా ప్రశాంత్ రెడ్డి, డా,, పావని, అలాగే సిబ్బంది యాదగిరి జెవివో, పాషా ఎల్ఎస్ఏ, అజీజ్ ఎల్ఎస్ఏ, నరేష్ విఏ, అటెండర్లు రవి, శ్రీకాంత్, వరదోల్ నరేష్ గోపాలమిత్రలు ఊశయ్య, పిల్లి నర్సింలు, నక్క నర్సింలు, వరదోల్ అనిల్ , తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్ సి బుక్కు పోయింది

నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి నా పేరు దేవర ప్రకాష్ నేను 25/0 4 /2026 రోజున సిద్దిపేటలో పని పూర్తి చేసుకుని బైక్ పై వస్తున్న తరుణంలో ముంద్రాయి టు రాంపూర్ మధ్యలో ఉన్న పర్స్ పోవడం జరిగింది. అందులో నా కారుకు సంబంధించిన రిజిస్టర్ సర్టిఫికెట్ పోయినది వెహికల్ నెంబర్ టిఎస్ 36 కే 30 కారు మోడల్ 2021 ఎర్టిగా విఎక్స్ఐ దీనికి సంబంధించి ఆర్ సి ఎవరికైనా దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని, సంబంధిత ఫోన్ నెంబర్:9701700503 నా యొక్క అడ్రస్ గ్రామం: రాంపూర్ మండలం నంగునూరు జిల్లా: సిద్దిపేట్ పిన్ నెంబర్ 502375 పోస్టు ద్వారా గాని పంపించగలరని కోరుతున్నాను.

# సికింద్రాబాద్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**అక్షర కలం సిద్దిపేట మే 08:**



ఈనెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి సిద్దిపేట జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తోడుపునూరి వెంకటేశం ఒక ప్రకటనలో కోరారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సభ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిజెపి ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నలుమూలల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు స్వచ్ఛందంగా, భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ సభను దిగ్విజయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భక్తి సంద్రంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

## భక్తులతో కలిసిమెలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట మే 08:**

చిన్నకోడూరు మండలం అల్లిపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ స్వాములు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జై శ్రీరామ్ నినాదాల మధ్య జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించింది. వంగ రాజేశ్వర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం గ్రామ ప్రజలతో ఆప్యాయంగా మమేకమై వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువతలో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుంది. భక్తి భావన సమాజానికి మంచి మార్గాన్ని చూపిస్తుంది" అని అన్నారు. ఈ మహోత్సవంలో భక్తులు, హనుమాన్ స్వాములు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల రద్దీతో అల్లిపూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం కత్తెర రమేష్ రెడ్డి నివాసంలో హనుమాన్ స్వామి బిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## బిజెపి మండలాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి



**అక్షర కలం సిద్దిపేట మే 08:**

భారతీయ జనతా పార్టీ ఆదివారం 10న సికింద్రాబాద్ ఫరేడ్ గ్రాండ్లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ నంగునూర్ మండల శాఖ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. నంగునూర్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నంగునూర్ మండల కేంద్రం నుంచి 500 మందికి పైగా కార్యకర్తలను తరలించడానికి బస్సుల ఏర్పాట్లు ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. బీజేపీ అభిమానులు కార్యకర్తలు నాయకులు 10న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని నంగునూర్ మండలం లోని కార్యకర్తలు భారత ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగ కనకయ్య, జిల్లా కిసనమోర్చా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకుడు రాజినికర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పప్పు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సతీష్ గౌడ్, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజినికర్ రెడ్డి , పరమేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండీ కూటమికి బీటలు

## కూటమి నుంచి వైదొలగిన డిఎంకె

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ పార్టీ

**చెన్నై, అక్షర కలం**

తమిళనాడు రాజకీయాలు క్రమంగా మారుతున్నాయి. విజయ్ టివికెకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంతో ఘాటుగా విమర్శించిన డిఎంకె ఇండి కూటమి నుంచి బయటకు వచ్చింది. ఈ మేరకు ఇండీ కూటమికి డీఎంకే గుడ్‌బై చెప్పింది. ఇక కాంగ్రెస్‌తో తమ పొత్తు ముగిసినట్లేనని వెల్లడించింది. తమకు లోక్‌సభలో ప్రత్యేక సీట్లు కేటాయించాలని స్పీకర్‌కు డీఎంకే ఎంపీ కనిమొళి తాజాగా లేఖ రాశారు. కాంగ్రెస్ ఎంపీల పక్కన కూర్చోలేమని అందులో పేర్కొన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత టీవీకేకు కాంగ్రెస్ మద్దతు తెలపడంతో డీఎంకే ఈ నిర్ణయం తీసుకుంది.



తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంపై డీఎంకే ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నుంచి ఆ పార్టీ వైదొలగడాన్ని ఖండించారు. కూటమికి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచి ద్రోహం చేసిందని.. పాత రాజకీయ స్వభావాన్ని ఆ పార్టీ మార్చుకోలేదని ఆక్షేపించారు. కూటమి వల్లే కాంగ్రెస్‌కు రాజ్యసభ ఎంపీ, అసెంబ్లీ సీట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ద్రోహాన్ని అధిగమించి బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని ఉత్తర్‌ప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సైతం వ్యతిరేకించారు. స్వలాభాల కోసం కూటమి నేతలను వదులుకోవడం సరైన చర్య కాదన్నారు.

# రైతులు కష్టాల్లో ఉంటే రాజకీయం చేయడం తగదు..

## రైతులు కష్టాల్లో ఉంటే రాజకీయం చేయడం తగదు..

## నాడు వరి ఏస్తే ఊరే

## అన్న కేసీఆర్..

## రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు అధిగమించాలంటే ఫ్యూచర్

## సీటీ అవసరం..

## తడిసిన మొక్కజొన్న లు ధాన్యం కొనుగోలు చేస్తాం..

## -మంత్రి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల మే 8 (అక్షర కలం)**

రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో రాజకీయాలు చేయడం తగదని, రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం రాత్రి జగిత్యాల జిల్లాలో కురిసిన అకాల వర్షానికి తడిసిన వారి ధాన్యం, మక్కజొన్నలను జగిత్యాల మార్కెట్ యార్డులో శుక్రవారం ఉదయం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా పంటలకు మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటుందని మంత్రి ఆరోపించారు. రైతులకు మద్దతు ధర అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ. 4వేల కోట్లు ఖర్చు చేస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోరి ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు.



జగిత్యాల జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే పెద్ద ఎత్తున పంట దిగుబడులు వచ్చాయని మంత్రి తెలిపారు. జగిత్యాల మార్కెట్ యార్డులో 487 మంది రైతుల వద్ద 1151 మెట్రిక్ టన్నుల మక్కలు సేకరించగా ఈ ఏడాది ఇప్పటికే 697 మంది రైతుల వద్ద 2607 మెట్రిక్ టన్నుల మక్కలు కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. జిల్లావ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యంతో పాటు మక్కజొన్నలను కొనుగోలు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కొంతమంది ప్రతిపక్ష నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం రైతులను వాడుకుంటున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో ప్రతిపక్ష నాయకులు రాజకీయాలు చేయడం తగదని మంత్రి హితవు పలికారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి అన్నారు. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ రైతులు వరి సాగు చేస్తే ఊరే అని అన్నారని అప్పుడు జిల్లా మంత్రిగా ఉన్న ఒక నాయకుడు ధాన్యం క్వింటాలకి నాలుగు నుంచి ఎనిమిది కిలోల అదనపు తూకం వేస్తే రైస్ మిల్లర్ వద్దకు వెళ్లి మాట్లాడుకోమని అన్నారని మంత్రి అడ్లూరి అన్నారు. ఫ్యూచర్ సిటీపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో రానున్న రోజుల్లో మరింత ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ముందు చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీకి అభివృద్ధి చేస్తున్నారని ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా రాష్ట్రానికి వివిధ పనుల ద్వారా ఆదాయం పెరుగుతుందని మంత్రి అడ్లూరి అన్నారు. మంత్రి వెంట జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955